జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*



చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్థు, దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523



సంపుటి 12 సంచిక 131 విశాఖపట్నం మంగళవారం 26 జనవరి 2021 8 పేజీలు వెల : 5.00


## ఏపీలో పంచాయతీ ఎన్నికలు

# నిర్వహించాల్సిందే

### కరోనా కేసులు తగ్గినా ఎందుకు వద్దంటున్నారు : సుప్రీం కోర్టు

**అమరావతి, జనవరి 25 (ప్రజాపాలన) :** ఏపీలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై ఉత్కంఠ వీడింది. పంచాయతీ ఎన్నికలు యథా విధిగా నిర్వహించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ మేరకు దాఖలైన అన్ని పిటిషన్లను కొట్టి వేసింది. ఎన్నికల నిర్వహణకు అనుమతిస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ హృషికేశ్‌రాయ్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. గోవా సహా పలు రాష్ట్రాల్లో స్థానిక ఎన్నికలు



వాయిదా పడ్డాయని.. కరోనా వ్యాక్సినేషన్ ప్రక్రియ కోసం వాయిదా వేశారని రోహత్గి కోర్టుకు విన్నవించారు. వ్యాక్సినేషన్ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో.. పోలీసులు వ్యాక్సిన్ భద్రతలో ఉన్నారని వివరించారు. రాష్ట్ర హైకోర్టు సింగిల్ జడ్జి ఎన్నికల ప్రక్రియను నిలిపివేస్తూ తీర్పు ఇచ్చారని రోహత్గి తెలిపారు. వ్యాక్సినేషన్ కోసం 5 లక్షల మంది సిబ్బంది అవసరమవుతారని పేర్కొన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంటుందని వెల్లడించారు. దీనిపై వాదనలు విన్న ద్విసభ్య ధర్మాసనం ఎన్నికలు వాయిదా వేయడం కుదరదని స్పష్టం చేసింది. ఎన్నికలు జరపడం ఎన్నికల సంఘం విధి.. ఈ వ్యవహారంపై కోర్టు జోక్యం చేసుకోవడం సబబు కాదు. దేశంలో ఎక్కడా ఎన్నికలు జరగడం లేదా? ఏదో ఒక వంకతో ఎన్నికలు ఆపాలని చూస్తున్నారు. ఇది రాజకీయ ప్రక్రియలో భాగం. మీ రాతలే మీ ఉద్దేశాన్ని తెలుపుతున్నాయి. మీరు ఎన్నికల కమిషనర్‌పై రాసిన విధానం మీ ఆలోచనను చూపుతున్నాయి. చట్ట వ్యతిరేకంగా ఎన్జీవోలు వ్యవహరిస్తున్నారు. కరోనా తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడేమో ఎన్నికలు కావాలన్నారు. ప్రభావం తగ్గినప్పుడేమో వద్దంటున్నారు. దేశంలో రాజ్యాంగ బద్ధమైన వ్యక్తు లు ఏం చేయాలి? ఏం చేయకూడదు? అని కోర్టు చెప్పాలా. ఎన్నికలు వాయిదా వేసుకుంటూ వెళ్లడం సరికాదని జస్టిస్ సంజయ్‌కిషన్‌కౌల్ అన్నారు.



# మీరెంతో.. మీకంత..

- స్నేహ సంస్థల చైర్మన్ డా.కటికల శివ భాగ్యారావు
- మాక్ అసెంబ్లీ లో ప్రతిపాదించాల్సిన తీర్మానాలను చర్చించి ఆమోదించిన మాక్ అసెంబ్లీ క్యాబినెట్

**విజయవాడ, (ప్రజాపాలన) :** జనాభా దామాషా ప్రకారం మీరెంతో మీకంత మేమెంతో మాకంతగా బహుజనులకు బడ్జెట్ లో కేటాయింపులు,ఉద్యోగ,ఉపాధి పనులలో రిజర్వేషన్లు ఉండాలని స్నేహ సంస్థల చైర్మన్ కటికల శివ భాగ్యారావు అన్నారు.విజయవాడ మాస్టర్ కీ ఛానల్ మరియు స్నేహ టీవీ ఛానల్ కార్యాలయంలో జరిగిన మాక్ అసెంబ్లీ ప్రజాప్రతినిధుల రెండవ క్యాబినెట్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాక్ పలు సమస్యలను చర్చించి వాటి పరిష్కారానికి పలు ప్రతిపాదనలు సిద్ధం చేశారు, సాంఘిక సంక్షేమ శాఖలో సబ్ ప్లాన్ ఆధారంగా నిధుల కేటాయింపులు ఎలా చేయాలో చర్చిస్తామని,న్యాయ శాఖలో ఫాస్ట్ ట్రాక్ కోర్టు లను త్వరితగతిన ఏర్పాటు చేయాలని,విద్యాశాఖ లో బడిపిల్లల డ్రాప్ ఔట్ లు తగ్గించే యానికి ఎంత మొత్తంలో నిధులు కేటాయించాలో,1000 చదరపు అడుగుల భవనాల రిజిస్ట్రేషన్ కి ఒక శాతం పన్ను మాత్రమే ఉంటుందని ప్రతిపాదనలు సిద్ధం చేశారు. మంత్రులుగా బాధ్యతలు నిర్వర్తించే బహుజన సోదరుల వివరాలిలా ఉన్నాయి . బహుజనజి గవర్నర్ గా, జె.బి.రాజు బహుజన



అసెంబ్లీ లో మంత్రులుగా వ్యవహరించే బహుజన నాయకుల ఎంపిక పూర్తయ్యిందన్నారు. ఈ సమావేశంలో పలు శాఖలకు మంత్రులుగా వ్యవహరించబోతున్న బహుజన నాయకులు రేపటి మాక్ అసెంబ్లీలో తమ తమ శాఖలలో దిశగా ,వ్యవసాయ శాఖ లో 4 ఎకరాలను ప్రతీ పేదవాడికి ఉచితంగా పంపిణీ చేస్తామని,కోల్డ్ స్టోరేజ్ లు ఏర్పాటు చేస్తామని, పౌల్ట్రీ ఉత్పత్తులను ప్రోత్సహిస్తామని ,ఆర్థిక శాఖలో విద్యా, రోడ్లు, గ్రామ పంచాయతీ, పరిశ్రమలకు, వ్యవసా బహుజన స్పీకర్ గా డాక్టర్. కె.శివ భాగ్యారావు బహుజన ముఖ్యమంత్రిగా గూడూరి సీతామహాలక్ష్మీ, బహుజన పరిపాలన శాఖ మంత్రులుగా అల్లాడి పున్నారావు బహుజన, గురజాల శ్రీనివాసరావు, సుభాష్ చంద్ర బోస్

మిగతా 2లో..

## కంగనాను కలిసే టైం ఉంది..కానీ : పవార్ ఫైర్

### ఉద్యమం చేస్తున్న రైతులు పాకిస్థానీలా: శరద్ పవార్



**ముంబై, జనవరి 25 (ప్రజాపాలన) :** నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ (ఎన్‌సీపీ) చీఫ్,కేంద్ర మాజీ మంత్రి శరద్ పవార్ వివాదాస్పద వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న రైతుల ఉద్యమం పట్ల కేంద్రం వైఖరిపై మండిపడ్డారు. గత 60 రోజులుగా ఆందోళన చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం వారి సమస్యకు సరైన పరిష్కారం చూపకపోవడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీలో సరిహద్దుల్లో ఆందోళన చేస్తున్న రైతులకు మద్దతుగా ముంబైలో రైతు ర్యాలీనుద్దేశించి సోమవారం ఆయన ప్రసంగించారు. ముంబైలోని ఆజాద్ మైదాన్ వద్ద ఈ ర్యాలీని

మిగతా 2లో..



# సమగ్ర వివరాలతో సిద్ధం కావాలి

- వైఎస్సార్‌సీపీ ఎంపీలతో సీఎం వైఎస్ జగన్ సమావేశం
- పార్లమెంటులో ప్రస్తావించాల్సిన అంశాలపై చర్చ

**అమరావతి, జనవరి 25 (ప్రజాపాలన) :** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు సమీపిస్తున్నందున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో పార్టీ ఎంపీలతో భేటీ అయిన జగన్.., పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై దిశానిర్దేశం చేశారు. కేంద్రం తీసుకొచ్చిన కొత్త వ్యవసాయ చట్టాలపైకూడా సమావేశంలో చర్చించారు. రైతులకు కనీస మద్దతు ధర లభించాల్సిందేనని జగన్ స్పష్టం చేశారు. ఎక్కడ కొనుగోళ్లు జరిగినా రైతుకు మద్దతు ధర దక్కేలా చర్యలు తీసుకోవాలన్న షరతుతోనే బిల్లులకు మద్దతిచ్చామన్నారు జగన్. ఇక రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయాల్లో జరిగిన ఘటనలపై సమగ్ర వివరాలతో సిద్ధం కావాలని.. ఈ కేసులో రాజకీయ నేపథ్యాన్ని పార్లమెంట్ లో వివరించడం ద్వారా దేశప్రజల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. దేవాలయాల్లో జరిగిన ఘటనల అంశపై సమగ్ర వివరాలతో సిద్ధం కావాలని ఎంపీలకు సీఎం ఆదేశం. దేవాలయాల్లో విగ్రహాల ధ్వంసం.. సహా వివిధ ఘటనలపై సమగ్ర వివరాలను తెలుసుకుని.., ఆమేరకు పార్లమెంట్ లో చర్చకు సిద్ధం కావాలన్నారు. అంతర్వేది రథం దగ్ధంపై సీబీఐ విచారణ కోరిన అంశాన్ని కూడా పార్లమెంట్ లో ప్రస్తావించాలన్నారు. ప్రత్యేక హోదా – పోలవరం ఇక పోలవరం సహా పలు

మిగతా 2లో..

# కేంద్ర సిబ్బందిని కేటాయించండి



### కేంద్రహోంశాఖ కార్యదర్శికి నిమ్మగడ్డ లేఖ

**అమరావతి, జనవరి 25 (ప్రజాపాలన) :** ఏపీలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలంటూ సుప్రీం కోర్టు తీర్పునిచ్చిన నేపథ్యంలో ఎస్ఈసి తన దూకుడు పెంచింది. తన ఏర్పాట్లను వేగవంతం చేస్తోంది. ఇప్పటికే సుప్రీం తీర్పు నేపథ్యంలో రీషెడ్యూల్ చేసిన విషయం విధితమే. తాజాగా కేంద్రహోంశాఖ కార్యదర్శికి ఎస్ఈసి నిమ్మగడ్డ రమేష్‌కుమార్ లేఖ రాశారు. ఎన్నికలకు సహకరించబోమని కొన్ని ఉద్యోగ సంఘాలు అంటున్నాయని, కేంద్ర ప్రభుత్వ సిబ్బందిని కేటాయించాలని కోరారు. సుప్రీం తీర్పు నేపథ్యంలో కేంద్ర సిబ్బందిని ఇవ్వాలని ఆ లేఖలో కోరారు.




# సమగ్ర వివరాలతో సిద్ధం కావాలి

(మొదటిపేజీ తరువాయి)

కీలక అంశాలను లేవనెత్తాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న పోలవరం ప్రాజెక్టుకు ఇంకా రావాల్సిన బకాయిలు రూ. 1569. 86 కోట్లు, అలాగే ప్రాజెక్టు వ్యయం రూ.55,656.87 కోట్లకు ఆమోదం రావాల్సి ఉందని సీఎం తెలిపారు. పోలవరం ప్రాజెక్టు అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలని, రివైజ్డ్ కాస్ట్ ఎస్టిమేట్స్ ఆమో దానికి గట్టిగా కృషిచేయాలని ఎంపీలను ఆదేశించారు. ప్రత్యేక హెూదా కోసం పోరాటం కొనసాగించా లని.., దీనిపై పార్లమెంట్ లో గళం వినిపించాలని సూచించారు. రాష్ట్రంలో నిర్మిస్తున్న 16 నూతన మెడికల్ కాలేజీల నిర్మాణానికి కేంద్రం సాయమందించేలా ప్రయత్నించాలన్నారు. ఇక రాష్ట్రానికి టైర్-1 సిటీ లేదన్న సీఎం.., దీని వల్ల ఆస్పత్రులు మౌలిక సదుపాయాల కొరత ఉందన్నారు.

**బకాయిలు-బిల్లులు**

ప్రజాపంపిణీ వ్యవస్థకు ధాన్యం సేకరణ రూపేణా కేంద్రం రూ. 4,282 కోట్ల రూపాయలు బకాయిలు పడిందని, వీటిని వెంటనే ఇప్పించాల్సిందిగా కోరామని ఈ విషయాన్ని కూడా సభలో లేవనెత్తాలన్నారు. అలాగే 14వ, 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు రాష్ట్రానికి రావాల్సిన రూ.1842.45 కోట్ల బకాయిలు రాబట్టే అంశాన్ని పార్లమెంట్ లో ప్రస్తావించాలన్నారు. అలాగే నివర్ తుఫాన్ పరిహారం కింద రూ.2,255.7 కోట్లు రావాల్సి ఉందని ఆ విషయాన్ని కూడా లెవనెత్తాలన్నారు. ఉపాధీ హామీ కింద రూ. 3,707.77 కోట్లు బకాయిలు ఉన్నాయని, అలాగే పనిదినాలను 100 నంచి 150కి పెంచాలంటూ విజ్ఞప్తిచేశామని ఈ రెండు అంశాలమీద పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో దృష్టిపెట్టాలన్నారు. రెవిన్యూ లోటు కింద రాష్ట్రానికి రావాల్సిన రూ. 18,830.87 కోట్లు వచ్చేలా పార్లమెంటులో లేవనెత్తాలన్నారు. అలాగే వెనుకబడిన జిల్లాలకు రావాల్సిన రూ.700 కోట్లు బకాయిల విడుదలకూ కృషిచేయాలన్న ఆదేశించారు. అలాగే ఏపీ దిశా బిల్లు, ఏపీ స్పెషల్ కోర్టుల బిల్లుల ఆమో దానికి కృషి చేయాలని చెప్పారు. రాజధాని కార్యకలాపాల వికేంద్రీకరణ, రాష్ట్ర సమగ్రాభివృద్ధి బిలులు, కర్నూలుకు హైకోర్టు తరలింపు అంశాలపై రీ నోటిఫికేషన్ జారీ చేసేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. అలాగే బడ్జెట్ సమావేశాల సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న బిల్లులపైనా పూర్తి వివరాలతో సిద్ధంకావాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అబార్షన్ బిల్లుపై సమగ్రవివరాలతో సిద్ధంకావాలని కర్నూలు ఎంపీ డాక్టర్ సంజయ్‌కు సూచించారు. విశాఖ రైల్వే జోన్ ప్రకటించి నప్పటికీ డివిజన్లపై నెలకొన్న సమస్యలను పార్లమెంట్ లో ప్రస్తావించాలని సీఎం జగన్ ఆదేశించారు.

# కంగనాను కలిసే టైం ఉంది..కానీ : పవార్ ఫైర్

(మొదటిపేజీ తరువాయి)

ఉద్దేశించి ప్రసంగించిన శరద్‌పవార్ ప్రధానమంత్రి నరంద్రమోదీ తీరును తప్పుపట్టారు. అంతేకాదు ఇంతకు ముందు అలాంటి గవర్నర్‌ను చూడలేదంటూ మహారాష్ట్ర గవర్నర్ భగత్ సింగ్ కొశ్యారీపై విమర్శలు గుప్పించారు రైతు ఉద్యమకారులు గవర్నర్‌ను కలవాలన్న ప్రణాళికపై శరద్‌పవార్ స్పందిస్తూ.. గవర్నర్‌కు కంగనా ( బాలీవుడ్ హీరోయిన్) ను కలిసే ససమయం ఉంది కానీ, రైతులను కలిసి ఉద్దేశం లేదంటూ ఎద్దేవా చేశారు. ఆందోళన చేస్తున్న రైతులను మీరు కలవడం గవర్నర్ కనీస నైతిక బాధ్యత అని వ్యాఖ్యానించారు. పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన వేలమంది రైతులు ఎముకలు కొరికే చలిలో రైతులు తమ ఆందోళన కొనసాగిస్తున్నారు. చలి,ఎండ వర్షం లాంటి పరిస్థితులకు వెరవకుండా ఈ ఆందోళనల్లో పాల్గొంటున్నారని పవార్ వ్యాఖ్యానించారు. ఇంత జరుగుతున్నా ప్రధాని నరేంద్రమోదీ రైతుల ఆందోళనపై కనీసం ఆరా తీయక పోవడాన్ని తప్పుపట్టారు. తమ హక్కులకోసం ఉద్యమిస్తున్న రైతులు పాకిస్థానీయులా పంజాబ్ పాకిస్తాన్‌లో ఉందా అని శరద్ పవార్ ఘాటుగా ప్రశ్నించారు.

# చోరి కేసులో వ్యక్తి అరెస్ట్



**వేటపాలెం, ప్రజాపాలన :** ఇటీవల వేటపాలెం, కారంచేడు గ్రామాల్లో జరిగిన రెండు వేరు వేరు దొంగతనాలు చేసిన వ్యక్తీని వేటపాలెం పోలీసులు అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ కె కమలాకర్ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో సోమవారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో కేసు పూర్వ పారాలు తెలియచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనవరి 20న నాయునిపల్లి గ్రామం కాయలలోంపలో పట్టపగలు ఇంట్లో ఎవరులేని సమయంలో తలుపులు పగల కొట్టి, బీరువాలో ఉన్న 4 సవర్ల బంగారు నగలు, డబ్బు రూ.13,000/- దొంగిలించిన విషయమై నిందితుడుని చీరాల డిఎస్పి ఆదేశాల మేరకు, చీరాల రూరల్ సిఐ రోశయ్య పర్యవేక్షణలో ఒక టీం ఏర్పాటు చేసుకొని షేక్. సాదిక్ గఫూర్ తండ్రి బాజీ ని 25న సాయంత్రం 04.00 గంటలకు వేటపాలెం రావూరు రోడ్డు వద్ద అరెస్ట చేయడమైనదన్నారు. అలాగే నిందితుడు గతంలో కారంచేడు మండలం తిమిడిద పడు గ్రామంలో 26 గ్రాముల బంగారు ఆభరణాలు, 15,000/- చోరికి పాల్పడినట్లు తెలిపారు. నిందితుని దగ్గర నుంచి వేటపాలెం, కారంచేడు కేసులలో దొంగిలించిన బంగారు ఆభరణాలు మొత్తం విలువ 1,70,000/- రికవరీ చేసినట్లు తెలియచేశారు. ఈ కేసులో ముద్దాయిలని గుర్తించి అరెస్ట్ చేసినందులకు గాను ప్రకాశం జిల్లా ఎస్పి సిద్ధార్థ్ కౌశల్ వేటపాలెం ఎస్ఐ కె కమలాకర్ మరియు సిబ్బంది ఎన్ వెంకటేశ్వర్లు, డి రవి, చైతన్య కుమార్, నారప రెడ్డి లను అభినంధించినట్లుగా చీరాల డిఎస్పి తెలిపారన్నారు.



# మీరెంతో.. మీకంత..



(మొదటిపేజీ తరువాయి)

ఆర్థిక, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిగా నేరేళ్ల కోటేశ్వరరావు బహుజన డిప్యూటీ ఫైనాన్స్ మంత్రులుగా కటికల క్రాంతి కుమార్ బహుజన,సీలం ఇసాక్. ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి గా ఏ. రమాదేవి శ్రీనివాసరావు, హెూమ్ మినిస్టర్‌గా డాక్టర్. పరమశివన్ బహుజన, డిసాస్టర్ మేనేజ్మెంట్ మంత్రి గా మహమ్మద్.హాజీ సర్వర్ బేగ్, సోషల్ వెల్ఫేర్ శాఖ మంత్రి గా ఎన్. ప్రసాద్ రావు బిసి వెల్ఫేర్ మరియు హాస్టల్స్ శాఖ మంత్రి గా ఉండవల్లి బుజ్జమ్మ, రోడ్డు, భవనాల శాఖ మంత్రి గా ఎన్. సత్యనారాయణ, దేవాదాయ శాఖ మంత్రులుగా మురహరి బాబ్జి,ఉప్పల మురళి. కార్మిక, ఉపాధి శాఖ మంత్రిగా నమ్మి అప్పారావు, వైద్య శాఖ మంత్రి గా టి.విజయ్ కుమార్, మత్స్య శాఖ డాక్టర్ ఘంట సాల వెంకట లక్ష్మీ, నీటి పారుదల శాఖ జి వి ఎన్ జైపాల్ రావు, పరిశ్రమలకు కె.త్యాగరాజు, ఐ టి స్కిల్ డెవలప్ మెంట్ శాఖ వినయ్ కిషోర్,పెట్టుబడులు శాఖ కు సంజా అంబేద్కర్,పంచాయతీ నారాయణ నాయక్,భవనాల శాఖ మంత్రి గా పి.వెంకట నారాయణ, న్యాయ శాఖ మంత్రిగా టి.అయ్యప్ప రాజు. యువజన సర్వీసుల శాఖ మంత్రి గా మక్బుల్ జాన్,పశువైద్య శాఖ మంత్రి గా ప్రసాదం శివ. అట్రాసిటీ శాఖ మంత్రిగా డాక్టర్.



బహుజన. పౌర సరఫరాల శాఖ మంత్రిగా ఎన్. సంధ్య బహుజన. ఉపముఖ్యమంత్రి, కమర్షియల్ ట్యాక్స్ శాఖ మంత్రిగా ప్రత్యూష సుబ్బారావు బహుజన. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ మంత్రిగా ముచ్చుకోట సురేష్‌బాబు, రెవెన్యూ శాఖ మంత్రి గా కె.సుధాకరయ్య, క్రీడల శాఖ మంత్రిగా కె.వరప్రసాద్ బహుజన,ఇదే శాఖ కు డిప్యూటీ గా లింగినేని శ్రీనివాసరావు, బహుజన బ్యాంకుల శాఖ మంత్రిగా జి.అశోక్ బాబు. వ్యవసాయ శాఖ మంత్రి గా ఎ. శ్రీధర్, పరిశ్రమ ల శాఖ మంత్రి గా డి.దేవదాసు, ప్రాథమిక విద్యా శాఖ మంత్రిగా ఎం.కమలాకర్ రావు ,ఈ శాఖ డిప్యూటీ గా ఎర్ర సత్యనారాయణ,ఉన్నత విద్యా శాఖ మంత్రి గా ఎస్.రాజేశ్వరి, ఉమెన్ వెల్ఫేర్ శాఖ మంత్రి గా వైష్ణవి, ఇదే శాఖ డిప్యూటీ గా మువ్వ కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి గా ఇక్కుర్తి లక్ష్మీ నారాయణ,సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్ కి ఎం.భాస్కర్, స్కూల్ కు నంబాల రాజశేఖర్, ఉన్నత విద్యా శాఖ మంత్రిగా నంది ని, సమాచారం, పౌర సంబంధాల శాఖ మంత్రిగా మాల్యాద్రి,డిప్యూటీ గా కుమార్, ఓవర్సీస్ శాఖా మంత్రిగా సత్య చింత,పౌర సంబంధాల మంత్రి గా కాంటా వేణు,రవాణా శాఖ చేజార్ల సతీష్, రాజ్ బొడ్డు చిన్న ఆమోస్,రూరల్ డెవలప్మెంట్ శాఖ కి వనపల్లి వెంకట రావు,ఎం ఎస్ ఎం ఈ ఎంటర్ ప్రెన్యూయార్ శాఖ కి ఏ.రాజేంద్ర, ఎక్సైజ్ శాఖ మంత్రి గా ఆల్మెన్ రాజు,చైల్డ్ వెల్ఫేర్ శాఖ కి ఎం.ఓబులపతి,మైనారిటీ సంక్షేమ శాఖ కి సలీమా పాషా, డిప్యూటీగా ఇమాం బాషా ,గిరిజన శాఖ మంత్రిగా బోడి రాజు, డిప్యూటీలుగా సవర ఎబెర్, సత్య కె.నాగేశ్వరరావు, కో ఆపరేటివ్ మార్కెటింగ్ శాఖ మంత్రిగా చింతపల్లి గురు ప్రసాద్,క్రిస్టియన్ మైనార్టీ శాఖ మంత్రి గా పల్లికొండ రూపుస్ కుమార్,గృహ నిర్మాణ శాఖ మంత్రిగా కాగిత అచ్యుత పూలే, హెచ్ ఆర్ డి శాఖ మంత్రులుగా పాటురి సత్య కృష్ణ, ఏ.చంద్ర ప్రసాద్, బి సి కమీషన్ చైర్మన్ గా గుడాల సత్యనారాయణ తదితరులు మంత్రులుగా బాధ్యతలు నిర్వర్తిస్తారు.

# పంచాయతీ ఎన్నికల పూర్తి షెడ్యూల్

**అమరావతి, జనవరి 25 (ప్రజా పాలన):** పంచాయతీ ఎన్నికలను రాష్ట్ర ఎన్నికల సంఘం రీ షెడ్యూల్ చేసింది. రెండో దశ ఎన్నికలను తొలి దశగా మారుస్తూ రీ షెడ్యూల్ ప్రకటించింది. మూడోదశ ఎన్నికలను రెండో విడత గా, నాలుగో దశ ఎన్నికలను మూడో విడతగా ఎస్ఈసీ మార్పు చేసింది. మొదటి దశ ఎన్నికలను నాలుగో విడతగా మార్చింది. ఎన్నికల ఏర్పాట్లు పూర్తికా నందున రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ నిర్ణయం తీసుకుంది.

**తొలి దశ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్**

జనవరి 29 నుంచి నామినేషన్ల స్వీకరణ

జనవరి 31 నామినేషన్ల దాఖలుకు తుది గడువు

ఫిబ్రవరి 1న నామినేషన్ల పరిశీలన

ఫిబ్రవరి 2న నామినేషన్లపై వచ్చిన అభ్యంతరాల పరిశీలన

ఫిబ్రవరి 3న అభ్యంతరాలపై తుది నిర్ణయం

ఫిబ్రవరి 4న నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు

ఫిబ్రవరి 9న పోలింగ్(ఉదయం 6.30 నుంచి మధ్యాహ్నం 3.30 వరకు)

ఫిబ్రవరి 9న సాయంత్రం 4 గంటల నుంచి ఓట్ల లెక్కింపు

**రెండో దశ ఎన్నికల ప్రక్రియ షెడ్యూల్**

ఫిబ్రవరి 2 నుంచి నామినేషన్ల స్వీకరణ

ఫిబ్రవరి 4 నామినేషన్ల దాఖలుకు తుది గడువు

ఫిబ్రవరి 5న నామినేషన్ల పరిశీలన

ఫిబ్రవరి 6న నామినేషన్లపై వచ్చిన అభ్యంతరాల పరిశీలన

ఫిబ్రవరి 7న అభ్యంతరాలపై తుది నిర్ణయం

ఫిబ్రవరి 8న నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు

ఫిబ్రవరి 13న పోలింగ్(ఉదయం 6.30 నుంచి మధ్యాహ్నం 3.30 వరకు)

ఫిబ్రవరి 13న సాయంత్రం 4 గంటల నుంచి ఓట్ల లెక్కింపు

**3వ దశ ఎన్నికల ప్రక్రియ షెడ్యూల్**

ఫిబ్రవరి 6 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం

ఫిబ్రవరి 8న నామినేషన్ల దాఖలుకు తుది గడువు

ఫిబ్రవరి 9న నామినేషన్ల పరిశీలన

ఫిబ్రవరి 10న నామినేషన్లపై వచ్చిన అభ్యంతరాల పరిశీలన

ఫిబ్రవరి 11న అభ్యంతరాలపై తుది నిర్ణయం

ఫిబ్రవరి 12న నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు

ఫిబ్రవరి 17న పోలింగ్(ఉదయం 6.30 నుంచి మధ్యాహ్నం 3.30 వరకు)

ఫిబ్రవరి 17న సాయంత్రం 4 గంటల నుంచి ఓట్ల లెక్కింపు

**4వ దశ ఎన్నికల ప్రక్రియ షెడ్యూల్**

ఫిబ్రవరి 10 నుంచి నామినేషన్ల స్వీకరణ

ఫిబ్రవరి 12న నామినేషన్ల దాఖలుకు తుది గడువు

ఫిబ్రవరి 13న నామినేషన్ల పరిశీలన

ఫిబ్రవరి 14న నామినేషన్లపై వచ్చిన అభ్యంతరాల పరిశీలన

ఫిబ్రవరి 15న అభ్యంతరాలపై తుది నిర్ణయం

ఫిబ్రవరి 16న నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు

ఫిబ్రవరి 21న పోలింగ్ (ఉదయం 6.30 నుంచి మధ్యాహ్నం 3.30 వరకు)

ఫిబ్రవరి 21న సాయంత్రం 4 గంటల నుంచి ఓట్ల లెక్కింపు

**పంచాయితీ ఎన్నికలు జరిగే మొత్తం మండలాలు- 659**

తొలిదశలో పంచాయితీ ఎన్నికలు జరిగే మండలాల సంఖ్య - 173. రెండవ దశలో పంచాయితీ ఎన్నికలు జరిగే మండలాల సంఖ్య - 169. మూడవదశలో పంచా యితీ ఎన్నికలు జరిగే మండలాల సంఖ్య - 171. నాలుగవ దశలో పంచాయితీ ఎన్నికలు జరిగే మండలాల సంఖ్య - 146.

# సుప్రీంకోర్టు తీర్పుకు కట్టుబడి ఉంటాం: కన్నబాబు



**అమరావతి, జనవరి 25 (ప్రజాపాలన) :** సుప్రీంకోర్టు తీర్పుకు కట్టుబడి ఉంటామని వ్యవసాయ శాఖ మంత్రి కన్నబాబు పేర్కొన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎస్ఈసీ నిమ్మగడ్డ రమేష్ కుమార్ వ్యక్తిగత పట్టుదలకు, ఒక పార్టీ కుట్రకు నిదర్శనం ఈ పరిస్థితి వచ్చిందన్నారు. నిమ్మగడ్డ వ్యక్తిగత ప్రతిష్ట కోసం ప్రజారో గ్యంతో చలగాటం ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అత్యున్నత న్యాయస్థానం మీద గౌరవం ఉందని.. కోర్టులను గౌరవిస్తామని చెప్పారు. కోర్టుల తీర్పు శిరోదార్యమని కన్నబాబు తెలిపారు. ఏపీ పంచాయతీ ఎన్నికలకు సుప్రీం కోర్టు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ హృషికేశ్ రాయ్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం సంచలన తీర్పు వెలువరించింది. రాజ్యాంగ విచ్ఛిన్నాన్ని అంగీకరించమని ధర్మాసనం తేల్చి చెప్పింది. వ్యాక్సినేషన్ ఎన్నికలకు అడ్డంకి కానే కాదని పేర్కొంది. ఉద్యోగ సంఘాలు చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయని, రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిర్ణయంలో జోక్యం చేసుకోమని తెలిపింది. ఇందులో ప్రభుత్వ ఉద్యోగుల జోక్యం మంచిది కాదని, రెండు వ్యవస్థల మధ్య ఉన్న వ్యవహారంతో మీకేం సంబంధమని ఘాటుగా వ్యాఖ్యానించింది. దేశంలో ఎక్కడా ఎన్నికలు జరగట్లేదా అన్న ధర్మాసనం.. ఎన్నికలు రాజ్యాంగ ప్రక్రియలో భాగమని పేర్కొంది. కరోనా ఉన్నప్పుడు ఎన్నికలు కావాలని కోరిన విషయాన్ని జస్టిస్ కౌల్ ప్రస్తావించారు. ఈసీని తప్పుబడుతూ దురుద్దేశాలు ఆపాదిస్తున్నారన్నారు. ఎస్ఈసీ సమావేశానికి ఉద్యోగ సంఘాలు ఎందుకు హాజరు కాలేదని జస్టిస్ కౌల్ ప్రశ్నించారు.

# అమెరికాలో 4 లక్షలకు చేరిన కొవిడ్ మరణాలు

**న్యూయార్క్, జనవరి 25 :** అమెరికాలో కరోనా కేసుల సంఖ్య 2.5 కోట్లు దాటిందని జాన్స్ హాప్‌కిన్స్ విశ్వ విద్యాలయం వెల్లడించింది. కొవిడ్ మరణాలు 4 లక్షలు దాటినట్లు పేర్కొంది. ప్రపంచంలో ఏ దేశంలో కూడా ఈ స్థాయిలో కేసులు, మరణాలు నమోదు కాలేదని తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా నమోదవుతున్న ప్రతి 4 కేసుల్లో ఒకటి అమెరికాలో బయటపడుతుండగా.. ప్రతి ఐదు మరణాల్లో ఒకటి ఇక్కడి నుంచే ఉంటోంది. అయితే, రోజువారీ కేసుల్లో గత వారంగా తగ్గుదల కనిపిస్తోంది. జనవరి ఆరంభంలో రోజుకు సరాసరిన 2 లక్షల మంది మహమ్మారి బారిన పడగా ఇప్పుడు ఆ సంఖ్య 1.76 లక్షలకు దిగివచ్చింది. ఇటీవలే అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన 'జో బైడెన్' మహమ్మారి కట్టడికి జాతీయ ప్రణాళికను విడుదల చేయడం సహా పది కార్యనిర్వాహక దస్త్రాలపై సంతకాలు కూడా చేశారు. వచ్చే 100 రోజుల్లో అమెరికా వ్యాప్తంగా 10 కోట్ల మందికి టీకా ఇవ్వనున్నట్లు తెలిపారు. వైరస్‌ను కట్టడి చేయకుంటే నెల రోజుల వ్యవధిలో కొవిడ్ మృతుల సంఖ్య 4 లక్షల నుంచి 5 లక్షలకు చేరుతుందని బైడెన్ హెచ్చరించారు.

# కాగిత సమూయేలుకు నివాళి



**బాపట్ల, ప్రజాపాలన :** పేర్లపాడు గ్రామ సర్పంచి గా సుమారు 20 సంవత్సరములు గ్రామాభివృద్ధిని విజయపథంలో నడిపించిన గౌరవనీయులు కాగిత సమూయేలు ది 25.01.2021 సోమవారం ఉదయం గం 06: 00 లకు ప్రభువు నందు నిద్రించినారు. జననం ఆగస్టు మూడవ 03/08/1930 ఈయన బాపట్ల నియోజకవర్గములో తొలి తరం దళిత నాయకులలో ప్రముఖునిగా పెరుగాంచినారు. స్వర్గీయ కోన ప్రభాకర రావు అనుంగు శిష్యులలో ప్రముఖునిగా భాసిల్లి దళిత వర్గాల అభ్యున్నతికి అహరహం శ్రమించి వారి ఉన్నతికి పాటుపడినారు. అయన భౌతిక దేహానికి బడుగు బలహీనవర్గాల నాయకులు దళితులు బహుజనులు ఘన నివాళ్ళులు అర్పించారు .

## ఫిర్యాదుదారుడునే కొట్టిన రూరల్ సీఐ : ఆమంచి



**వేటపాలెం (ప్రజా పాలన) :** చీరాల రూరల్ సీఐ రోశయ్య వైసిపి కార్యకర్తలను వేధిస్తున్నారంటూ నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ ఆమంచి కృష్ణమోహన్ జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్, చీరాల డీఎస్పీ శ్రీకాంత్‌లకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుదారుడినే కొట్టి ఎస్సీ ఎస్టీ కేసు పెడతామని సీఐ రోశయ్య బెదిరించిన సంఘటనను ఈ సందర్భంగా వారి దృష్టికి ఆమంచి తీసుకెళ్లారు. వేటపాలెం మండలం దేశాయ్పేట వివేకానంద కాలనీలో పేదలకు కట్టిస్తున్న ఇళ్ల నిర్మాణం బాధ్యతలను చూస్తూ తన వద్ద ప్రయివేటు ఎలక్ట్రికల్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న వైసిపి కార్యకర్త మోహన్ అనే వ్యక్తిని ఆ ప్రాంతంలో ఇసుక అక్రమ రవాణా చేసే బండికళ నరేష్,అతని మనుషులు కొట్టారని ఆమంచి తెలిపారు.సంఘటన జరిగిన వెంటనే పోలీస్ ఆన్లైన్ యాప్లో ఈ విషయమై మోహన్ ఫిర్యాదు నమోదు చేశారన్నారు.అయితే వ్యక్తిగతంగా ఫిర్యాదు ఇవ్వడానికి వేటపాలెం పోలీసు స్టేషన్ కి మోహన్ వెళ్లగా ఆ సమయంలో స్టేషన్లో ఉన్న సీఐ రోశయ్య అతడిని తీవ్రంగా కొట్టడమే కాకుండా నీ పైనే అక్రమంగా ఎస్సీ ఎస్టీ కేసు పెట్టిస్తా అని బెదిరించడం జరిగిందన్నారు.ఇసుక అక్రమ రవాణా వ్యవహారంలో నరేష్ తో సంబంధాలు కలిగినందునే రోశయ్య బాధితుని మీద ఈ తరహా జులు0 ప్రదర్శించారన్నారు.వెంటనే రోశయ్యపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆమంచి ఎస్పీ డీఎస్పీలను కోరగా వారు సానుకూలంగా స్పందించారు. బాధితుడు మోహన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నరేష్ అతని అనుచరుల మీద కేసు కూడా నమోదు చేశారు.సీఐ పై కూడా విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ ఆయనకు ఫోన్‌లో హామీ ఇచ్చారు. ఆదివారం రాత్రి వేటపాలెం పోలీస్స్టేషన్లో డీఎస్పీ శ్రీకాంత్ ని ఆమంచి కలిసి జరిగిన సంఘటనలను వివరించారు.

# వైసీపీ కార్యాలయం ప్రారంభం

**చేబ్రోలు, జనవరి 25 (ప్రజా పాలన) :** మండల కేంద్రమైన చేబ్రోలులో వైసిపి పార్టీ కార్యాలయాన్ని సోమవారం స్థానిక శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య ప్రారంభించారు అనంతరం విలేకరులు ఏర్పాటుచేసిన సమావేశంలో ఈ విధంగా ప్రశ్నించారు నిమ్మగడ్డ రమేష్ కుమార్ పంచాయతీ ఎన్నికలు నిర్వహించడానికి ఎందుకు తొందర పడుతున్నాడు అర్థం కావట్లేదని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తాము సిద్ధంగా ఉన్నామని, పాదయాత్ర లో జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు





80% పూర్తిచేశామని, ఇచ్చిన హామీలు కాకుండా ఇవ్వని హామీలు కూడా ఎన్నో చేశామని,ప్రజలంతా తమ వైపే ఉన్నారని పోటీచేసిన ప్రతి చోటా మీకు ఇస్తామని, తమకు ఎన్నికలంటే భయమేమీ లేదని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు, అదేవిధంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నారని, తెలుగుదేశం పార్టీ కనుచూపు మేరలో కూడా కనపడలేదని, 2019 అసెంబ్లీ ఎన్నికల్లో చంద్రబాబుకు ప్రజలు బుద్ధి చెప్పారని, పంచాయతీ ఎన్నికల ద్వారా చంద్రబాబుకు మళ్ళీ బుద్ధి చెప్పడానికి రెడీగా ప్రజలు ఉన్నారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు ఆళ్ల శ్రీ రామిరెడ్డి( మండల పార్టీ అధ్యక్షులు) నారాకోడూరు మాజీ సర్పంచ్ కుర్రపాములు మరియు స్థానిక వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## తెలుగుదేశం పార్టీ యువ కార్యకర్త అకాలమరణం



**పెనుగంచిప్రోలు, జనవరి 25 (ప్రజాపాలన) :** మండలపరి ధిలో లింగగూడెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పా ర్టీ యువ కార్యకర్త గుగులోతు సునీల్ నాయక్ అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న టీడీపీ జా తీయ కోశాధికారి & మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) గ్రామంలో వారి గృహానికి వెళ్లి సు నీల్ నాయక్ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళుల ర్పించారు ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ పెను గంచి ప్రోలు మండలం అధ్యక్షుడు చింతల సీతారామ య్య,మాజి తిరుపతమ్మ దేవస్థానం చైర్మన్ నూతలపాటి చెన్న కేశవ రావు,కాకాని బ్రహ్మం, మురుకుట్ల రా మారావు, మురుకుట్ల వెంకటేశ్వరరావు (బక్కయ్య), లగడపాటి ప్రవీణ్, మాదినేని నాగకృష్ణ,అనీల్,బిసి నా యకులు కొలిపాక బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు పెనాల్టీలపై అవగాహన కలిగి ఉండాలి

### రోడ్డు సేఫ్టీ ఎన్జీవో ప్రెసిడెంట్ ఆర్. కె. దుర్గ పద్మజ




**నరసరావుపేట, ప్రజాపాలన :** 32వ జాతీయ రహదారిభద్రతా కార్యక్రమం ఎనిమిదవ రోజులో భాగంగా స్థానిక రోడ్డు సేఫ్టీ యన్ జి వారి ఆధ్వర్యంలో మునిసిపల్ స్టేడియం ఆవరణలో ఏర్పాటు చేసిన రోడ్డు సేఫ్టీ ఫొటో ఎక్సిబిషన్ స్టాల్ ను అనేకమంది యువకులు, ద్విచక్ర వాహన దారులు సందర్శించడం జరిగింది అని ఈ సందర్భంగా వారికి రోడ్డు భద్రతా అవగాహన తెలియజేసాము అని, ముఖ్యంగా రోడ్డు పేనాలిటీల పై అవగాహన కలిపించాము అని ఈ యొక్క పేనాలిటీ తప్పించు కొనుటకు తప్పనిసరిగా రహదారి భద్రతా సూచనలు పాటించాలి అని అన్నారు. ఈ యొక్క స్టాల్ లో ప్రతి రోజు యన్. జి. ఓ ప్రతినిధి షేక్.బాషా అందుబాటులో ఉండి రోడ్డు భద్రత స్టాల్ ను సందర్శించిన వారికి అవగాహన కలిపించాము అని తెలిపారు అని ఆ సంస్థ ప్రెసిడెంట్ ఆర్. కె. దుర్గ పద్మజ తెలిపారు.

## రండి ఓటు వేదాం పోస్టర్ ఆవిష్కరణ

### జాతీయ ఓటరు దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ సంస్థ ప్రెసిడెంట్ ఆర్. కె. దుర్గ పద్మజ




**నరసరావుపేట. ప్రజాపాలన :** నరసరావుపేట పట్టణము లో మునిసిపల్ ఆఫీస్ ఆవరణలో నరసరావుపేట మండల రెవెన్యూ అధికారి అధ్యక్షతన జరిగిన జాతీయ ఓటరు దినోత్సవం లో రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ ప్రెసిడెంట్ పద్మజ పాల్గొని మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం నిర్వహించే ఎన్నికల్లో ఓటింగ్ శాతం తక్కువగా ఉంటుంది అని 18 సంవత్సరాలు దాటినవారు తమపేరును ఓటర్ల జాబితాలోకి నమోదు చేసుకుని ఎన్నికలు నిర్వహించిన సమయంలో తప్పనిసరిగా తమ ఓటు వేయాలి అని, వోటు హక్కుని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతే కాకుండా మా యన్. జి. ఓ ద్వారా గతంలో భారత ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన "నోటా" పై మరియూ వి. వి ఫ్యాట్ పై విస్తృతంగా ప్రచారం చేసాము అని ఎన్నికల సమయంలో మా నినాదం "రండి ఓటు వేద్దాం" అని మాయొక్క యన్. జి. ఓ ప్రధాన ఉద్దేశ్యం ఓటింగ్ శాతం పెంచడం, ప్రజల్లో విస్తృత స్థాయిలో వోటు హక్కు పై అవగాహన కలిపించటం అని తెలిపారు అనంతరం "రండి ఓటు వేద్దాం" అనే పోస్టర్ ఆవిష్కరించారు.

## నారాయణ పాఠశాలను సీజ్ చెయ్యాలి

### –సురేంద్ర బాబు




**ఎమ్మిగనూరు, ప్రజాపాలన న్యూస్ :** ఎమ్మిగనూరు లో ఉన్నటువంటి నారాయణ పాఠశాలలో ఫీజులు బోర్డు ఏర్పాటు చేయాలని వేలకు వేల రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులను తల్లిదండ్రులను అమ్మ ఒడి డబ్బులు ఫీజులు కట్టాలని వేధిస్తున్నారు తక్షణమే ఈ నారాయణ పాఠశాలను సీజ్ చేయాలని నారాయణ పాఠశాల ముందు ఆందోళన చేసి ఎంఈవో ఆంజనేయులుకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో విద్యార్థి సంఘ నాయకులు సురేంద్ర బాబు బిసి ఎస్టి మైనారిటీ నరసన్న, కాజా కృష్ణ. నాయకులు రాజు బీమా సురేష్. తదితరులు పాల్గొన్నారు.

## గో సంరక్షణకు రూ. 10,321 విరాళం



**పెనుగంచిప్రోలు, జనవరి 25, ప్రజాపాలన :** పెనుగం చిప్రోలు గ్రామంలోని శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దే వస్థానకి నూజివీడు సమతా నగర్ కు చెందిన ఉ ప్పు గండ్ల వెంకట శివ కుమార్ షణ్ముఖ కుమార్ అమ్మవారి అన్నదానమునకు 14 వేల రూపాయలు మరియు గో సంరక్షణకు పది వేల మూడు వందల ఇరవై ఒక్క రూపాయి దేవస్థానము ఆలయ అధికారు లకు కు మొత్తం కలిపి ఇరవై నాలుగు వేల మూడు వందల ఇరవై ఒక్క రూపాయలు లు అందించినారు వీరికి ఆలయ అర్చకులు వేద పండితులు ఆశీర్వదిం చి తీర్థ ప్రసాదములు అందించినారు

## జీజీహెచ్‌లో నిర్మాణ పనులు సందర్శించిన ఇంచార్జ్ మంత్రి, నరసరావుపేట ఎమ్మెల్యే



**గుంటూరు, ప్రజాపాలన :** గుంటూరు జిల్లా ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జీజీహెచ్) నందు అసంపూర్తిగా ఉన్న ఉచిత భోజన శాలను రాష్ట్ర గృహ నిర్మాణ శాఖామంత్రి చేరుకువాడ రంగనాథ రాజు చొరవతో కోటి రూపాయలు విరాళంగా ఇవ్వగా మరల పనులు మొదలు పెట్టి తుదిదశకు చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో నేడు మంత్రిగారితో పాటుగా విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు , నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ,జిల్లా కలెక్టర్ శామ్యూల్ ఆనంద్ కుమార్ ,గుంటూరు పశ్చిమ శాసనసభ్యులు మద్దాలి గిరిధర్ , పొన్నూరు శాసనసభ్యులు కిలారి రోశయ్య , గుంటూరు పట్టణ వైస్సార్సీపీ అధ్యక్షుడు పాదర్తి రమేష్ గాంధీ , పట్టణ మేయర్ అభ్యర్థి కావటి మనోహర్ నాయుడు , సిమ్స్ భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ భవనం నిర్మాణం ద్వారా రోగులకు సహాయంగా వచ్చే సహాయకునికి 365 రోజుల పాటు భోజన సౌకర్యం కలిగించే ఏర్పాట్లు చేస్తున్నారు. వృత్తిరీత్యా వైద్యులు కావటం , అపార అనుభవం ఉన్న నేపథ్యంలో మంత్రి గారి సమక్షంలో నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గారు అధికారులకు సలహాలు ,సూచనలు అందించారు.





## పారా లీగల్ వాలంటీర్లు నియామకం

### – జడ్జి సత్యకుమారి

**పొన్నూరు, ప్రజాపాలన :** పొన్నూరు, కాకుమాను మండలాల పరిధిలో పారా లీగల్ వాలంటీర్లు నియామకం జరువనున్నట్లు పొన్నూరు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్,ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.సత్యకుమారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.పారా లీగల్ వాలంటీర్లు నియామకం కోసం ఉపాధ్యాయులు, రిటైర్మెంట్ అయిన ఉపాధ్యాయులు, రిటైర్ అయిన ప్రభుత్వ ఉద్యోగులు,సీనియర్ సిటిజన్లు,సోషల్ వర్కర్లు, అంగన్వాడీ వారు, డాక్టర్లు, లా విద్యార్థులు, ఎన్.జి.వోలు తదితరులు దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు.దరఖాస్తు దారులు తమ దరఖాస్తులను ఈ నెల 31వ తేదీ లోపు స్థానిక సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో ని మండల న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో అందజేయాలని కోరారు. ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని ఎంపికయిన అభ్యర్థుల కు తగు రీతిలో శిక్షణ ఇస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)
జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ
బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం
1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.
సంప్రదించండి
Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 26 జనవరి 2021

# ఆశయ పథం

సమాజం కోసం, ప్రజల కోసం, తాను నమ్మిన సిద్ధాంతం కోసం ఎటువంటి త్యాగానికైనా వెనుకాడని దృఢనిశ్చయం, నిండైన ఆత్మ విశ్వాసం కలిగిన వ్యక్తులు... జీవితంలో ఎలాంటి ఆటుపోట్లు ఎదురైనా తట్టుకుని వాటిని అధిగమిస్తారు. తమ జీవితాన్ని ఫలవంతం చేసుకుంటారు. ఇటీవల మతి చెందిన డాక్టర్ విశ్వనాథ్ శాంత... 93 ఏళ్ల నిండు జీవితాన్ని అనుభవించి, తన జీవితాన్ని వైద్య సేవకే అంకింతం చేశారు. అడయార్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ ఛైర్‌పర్సన్‌గా, ప్రపంచం మెచ్చిన అంకాలజిస్టుగా ఖ్యాతిగడించారు. 12 ఏళ్ల వయస్సులో, 8వ తరగతి చదువుతున్న సమయంలోనే డాక్టరు కావాలని నిర్ణయించుకున్నారు. స్వతంత్రంగా ప్రజలకు ఏదైనా చేయాలని చిన్ననాడే... బలంగా నమ్మిన తన సిద్ధాంతం నుంచి, పెట్టుకున్న ఆశయం నుంచి, నిర్ణయించుకున్న లక్ష్యం నుంచి ఎక్కడా ఒడిదుడుకులకు లోనుకాకుండా తన గమ్యం వైపు అడుగులు వేశారు. అలాగే 95 ఏళ్ల పరిపూర్ణ జీవితం అనుభవించిన కమ్యూనిస్టు ఉద్యమ నేత, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి జ్యోతిబసు ఒకరు. 18 ఏళ్ల వయసులోనే తన లక్ష్యాన్ని నిర్ణయించుకొన్న ఆయన... తుది వరకూ అదే ఆశయ పథంలో, అదే సంకల్పంతో పయనించారు. ప్రపంచంలో సోషలిజానికి ఎదురుదెబ్బ తగిలినప్పుడు... సోషలిజానికి మించిన ప్రత్యామ్నాయం లేదని చాటి చెప్పిన మహానేత ఆయన. జీవితమంతా తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి... ఐదు దఫాలు ముఖ్యమంత్రిగా పని చేసినా మచ్చ లేని సూర్యుడిలా వెలుగొందారు.

ఇలా తమ జీవితాన్ని ఆశయ సాధనతో పరిపూర్ణం చేసుకుని నిండైన జీవితం గడిపిన వారు అనేకమంది వున్నారు. ఇటువంటి మహనీయులు సమాజం మీద చెరగని ముద్ర వేస్తారు. చరిత్రలో నిలిచిపోతారు. ఐతే, మన మధ్య కొంతమంది తమ ఆశయాన్ని మధ్యలోనే వదిలేసి, స్వార్థప్రయోజనాల వెంట పరుగులు తీసిన వారూ వున్నారు. తనదికాని జీవితం కోసం బతుకుతూ... ఓడిపోతూ... గమ్యం చేరకుండానే మార్గ మధ్యంలో కాడి వదిలేసి, ఆశయాలకు తిలోదకాలిచ్చి అనామకులుగా మిగిలిపోతుంటారు. ఈ విధంగా మధ్యలోనే ఆశయాలను వదిలేసి అవకాశవాదులైన వారిని సమర్థిస్తూ... "యవ్వనంలో నిన్ను కమ్యూనిజం ఆకర్షించకపోతే నీలో ఏదో లోపం వున్నట్టు లెక్క. నలభై సంవత్సరాల తర్వాత కూడా నువ్వు కమ్యూనిస్టుగా కొనసాగితే నీలో లేదో ఉన్నట్టు భావించాలి" అన్నాడు జవహర్‌లాల్ నెహ్రూ. అన్ని సందర్భాలలోనూ నెహ్రూను పడరాని తిట్లు తిట్టే సంఘ పరివారం... నెహ్రూ చెప్పిన ఈ కొటేషన్‌ని మాత్రం విరివిగా వాడుతుంటారు. "మేమూ ఒకప్పుడు ఉద్యమాలలో తిరిగినవాళ్లమే. కాని బాధ్యతలు తెలిసివచ్చాక అవన్నీ వదిలేసి ఇల్లూ, పిల్లలూ, సంసారం చూసుకుంటున్నాం" అంటూ వారేదో కాలజ్ఞానం పొందినవారిలా కొంత మంది మనకు సలహాలిస్తుంటారు. ఈ తరహా వాదనల సారాంశం ఒక్కటే... "సమాజం కోసం పాటుపడితే కుటుంబానికి న్యాయం చేయలేవు. రెండింట్లో ఏదోకదానినే ఎంచుకోవాలి. అందుచేత కుటుంబాన్నే ఎంచుకో..." వాస్తవానికి ప్రతీ కుటుంబమూ సమాజంలో భాగమే. సమాజం కుళ్లి కునారిల్లుతూంటే పట్టించుకోకుండా నా ఒక్కడి కుటుంబం బాగా వుండేలా చూసుకుంటానని అనుకోగలిగిన వాళ్లు అంబానీలు, అదానీలు వంటి దోపిడీదారులు మాత్రమే. తక్కినవాళ్లు సమాజాన్ని ప్రక్షాళన చేయడం కోసం ఎంతో కొంత పాటు పడాల్సిందే. ఈ స్పష్టత వుంటే జీవితాంతమూ ఆశయపథాన్ని వీడకుండా నడవగలుగుతారు.

సూర్యుడి వైపు నడిస్తే... నీడలు వాటంతటవే వెనక్కి మళ్లినట్లు, తన ఆశయపథం వైపు పయనిస్తే లక్ష్యాన్ని చేరుకుంటారు. తన సంకల్పాన్ని నెరవేర్చుకుంటారు. 'ముళ్లూ, రాళ్లూ, అవాంతరాలెన్ని ఉన్నా/ ముందు దారి మాది/ ఉన్నచోటు చాలును మీకు/ ఇంకా వెనక్కి పోతామంటారు కూడా/ మీలో కొందరు/ ముందుకు పోతాం మేము/ ప్రపంచం మా వెంట వస్తుంది/ తృప్తిగా చచ్చిపోతారు మీరు/ ప్రపంచం మిమ్మల్ని మరిచిపోతుంది/ అభిప్రాయాల కోసం/ బాధలు లక్ష్యపెట్టని వాళ్లు/ మాలోకి వస్తారు/ అభిప్రాయాలు మార్చుకొని/ సుఖాలు కామించే వాళ్ళు/ మీలోకి పోతారు' అని శ్రీశ్రీ చెప్పినట్లుగా నమ్మిన లక్ష్యం కోసం ఆశయపథంలో సాగిపోయే వారి జీవితం భావితరాలకు ఆదర్శం. కనుకనే ప్రపంచం వీరి వెంట నడుస్తుంది.

# మన ఓటు మనకే ఇలా చెడు చేస్తుందా?



రాతియుగపు సమూహాల ఉనికి, మనుగడను గ్రంథస్తం చేయబడ్డ చరిత్ర చూస్తే, అది అరాచక సమాజమని ఇట్టే చెప్పవచ్చు. అలాంటి అరాచక సమాజం నుండి నేటి ఆధునిక ప్రజాస్వామ్య సమాజానికి పునాదివేసిన బృహత్తర ప్రగతిశీల ప్రక్రియగా "ఓటు" విధానాన్ని వర్ణించవచ్చు. గణతంత్ర భారతదేశంలో ఓటును గురించి కూలంకషంగా తెలుసుకొనేముందు, ప్రజాస్వామ్యంలో అగ్రభాగాన ఉండే అమెరికా దేశపు ఓటు, అలాగే ఆధునిక ప్రపంచపు ఆదిపాలకులుగా విఖ్యాతి గాంచిన ఇంగ్లాండు దేశపు ఓటును గురించి తెలుసుకుందాం! ముందుగా ప్రపంచంలో ఆధునిక ప్రజాస్వామ్య దేశంగా పిలవబడే ఎమెరికా ఓటింగ్ విధానంలో తొలినాళ్ళనుండి కుబుసం వీడిన డొల్లతనంగురించి పరిశీలిద్దాం!

1776 లో ఎమెరికా బ్రిటన్ నుండి స్వాతంత్ర్యం పొందిన తరువాత, ఆదేశంలో 21ఏళ్ళు దాటిన ప్రొటెస్టెంటు క్రైస్తవ మతస్తులైన ఆస్తిపరులలో తెల్ల మగవారు మాత్రమే ఓటు హక్కును కలిగి ఉన్నారు. ఆపై 43 ఏళ్ళ తరువాత ఆదేశ ఎక్కువ రాష్ట్రాలలో దృక్పదం మారి, "మతం, ఆస్తి" లతో ఓటుకు ముడిపెట్టడం తగదని గ్రహించిన పిదప చేసిన సవరణ వల్ల, ఎక్కువమంది ప్రజలు ఓటింగ్ లో పాల్గొనే అవకాశం వచ్చింది. అయినప్పటికి ఆదేశ నల్లవారికి అంటే "ఆఫ్రికన్ అమెరికన్స్" ఓటుహక్కు లేదు. మరో 40 సంవత్సరాలకు అంటే 1870 లో మాత్రమే ఆదేశ నల్లవారు ఓటుహక్కు పొందారు. అలాగే మరో 20 ఏళ్ళతరువాత వరకు స్త్రీలకు ఓటుహక్కులేదు. అంటే 1890లో ఒకే ఒక రాష్ట్రంలో స్త్రీలకు ఓటుహక్కు ఇచ్చారు. చివరకు ఎమెరికాలో అందరికీ (ఆదేశ భూమీ పుత్రులు తప్ప) ఓటుహక్కు రావడానికి స్వాతంత్ర్యానంతరం 143 సంవత్సరాలు పట్టింది. అంటే 1920 సంవత్సరంలో మాత్రమే అది సాధ్యమైంది. మరో 27 ఏళ్ళకు అంటే 1947 సంవత్సరంలో మాత్రమే ఆదేశ భూమీపుత్రులు ( నేటివ్ అమెరికన్స్ గా పిలవబడే ఆదేశపు రెడ్ ఇండియన్స్) పౌరసత్వం పొందారు. అప్పటికీ నిరక్షరాస్యత, ఎలక్షన్ పన్ను వంటి వివక్షలుదాటి, 1965 నాటికి గాని ఎమెరికా సర్వజనులు పూర్తి ఓటుహక్కును పొందలేకపోయారు. అదే ఇంగ్లాండులో ఈ ప్రక్రియ అనేక నియంత్రణలకు లొబడి 1265 సంవత్సరంలోనే మొదలైంది. ఐతే 1432 సంవత్సరం నుండి, రాజుకు సంవత్సరానికి 40 షిల్లింగులకు తక్కువకాకుండా శిస్తు చెల్లించే ధనిక భూస్వాములు మాత్రమే ఓటుహక్కును కలిగి ఉండేవారు. ఇక్కడ కూడా అనేక మార్పులు చెంది చివరకు 1928 సంవత్సరానికి గాని 21 సంవత్సరాలు దాటిన అందరికీ ఓటుహక్కు రాలేదు. అదే భారతదేశంలో ఐతే ప్రజాస్వామ్యం, గణతంత్ర విధానాలగురించి, అలనాటి అనేక బౌద్ధగ్రంధాలలో ఉటంకించినప్పటికి, స్వాతంత్ర్యానంతర భారతావనిలో మాత్రం, మొదటి సార్వత్రిక ఎన్నికలు జరిగింది 1951సంవత్సరంలో. ఆయా దేశాలు స్వాతంత్ర్యానంతరం సుదీర్ఘకాలం తరువాత మాత్రమే సర్వజన ఓటుహక్కును పొందితే, మన దేశంలో మాత్రం, స్వతంత్ర్యం పొందిన వెంటనే ప్రజలకు ఆ హక్కు లభించింది. ఐతే కొందరు సనాతన వాదుల వితండవాదనల వల్ల, కొన్ని వర్గాల ప్రజలకు ఆ హక్కు దూరం కాకుండా, డా: బి.ఆర్. అంబేద్కర్ లాంటి మన రాజ్యాంగ రూపకర్తల విశాల భావాలు, దూరదృష్టి వల్ల మాత్రమే అది సాధ్యమైందని చెప్పవచ్చు. పాలనలో స్వేఛ్ఛకు, ఆధుని ప్రగతికి మూలమైన అదే ఓటు అనే ఆయుధాన్ని నేడు మన దేశంలో ఎంతో నిర్లిప్తత మరియు నిర్లక్ష్యధోరణులతో వినియోగిస్తున్నారు. పరాయిపాలనలో బానిసత్వం అనుభవించిన వారికి వెంటనే విపరీతమైన స్వేఛ్ఛ ఇవ్వడం కూడా అవాంచితమేమో అనిపిస్తుందీ ధోరణి!

ఎమెరికా వంటి అగ్రరాజ్యానికి కూడా, తమ దేశ పౌరులందరికీ సమాన ఓటు హక్కు పొందడానికి తమ స్వాతంత్ర్యానంరం, 170 ఏళ్ళ పట్టింది! అంటే ఎన్నిసార్లు ఒడపోత పోస్తే అది సాధ్యమైందో ఊహిస్తేనే, అది అపరిపక్వ చర్యలా అనిపించినాకూడా, ఎంతటి అనుభవపూర్వక ప్రయత్నమో అర్ధమౌతుంది. అలా అని మనదేశంలో అది మనకు అందిన అయాచిత వరమని చెప్పడం రచయిత ఉద్దేశ్యంకాదు కాని, పచ్చోడిచేతిలో రాయిగా మారిపోతుందే- అనే ఆవేదన మాత్రమే!

అక్కడ ధనికులకు మాత్రమే ఓటుహక్కు అన్న తరువాత, 43 ఏళ్లకుగాని, పరోక్షంగా ఆ ధనిక తారతమ్యం పోలేదు. అంటే ఒక రకంగా పేదలు, ప్రభుత్వం కూడా ఏక కాలంలో ఆ హక్కుకొరకు ధనవంతులుగా మారడాని కృషిచేసాయని చెప్పకనే చెప్పాల్సొస్తుంది. అలాగే ఆతరువాతి కాల క్రమంలో "నిరక్షరాస్యత" ను రూపుమాపడానికా- అన్నట్లు ఆ ఆంక్షతో ముడిపెట్టిన ఓటుహక్కు కొరకు, వారు మరికొన్ని దశాబ్దాలు ఆగవలసివచ్చింది. ఏతావాతా, వ్యక్తులమధ్య వివక్షలేకుండా ఓటుకొరకు పెట్టిన ఈ ఆంక్షలు, వారి త్వరితగతి పురోగతికి దోహదపడినట్లు పరోక్షంగా ఋజువయ్యిందికదా!

ఇక మన దేశంలో మెజారిటీ ఓటు వినియోగం బూడిదపాలుగానే మిగిలిపోతూవస్తూంది. నేడు తగ్గించిన వయోపరిమితి ద్వారా, విద్యార్థులు, నిరక్షరాస్య యువత యొక్క ఓటు, ఒక రకమైన భావోద్వేగంతో వ్యక్తుల పూజకు అంకితమైపోతూ విచక్షణా రహితంగా నమోదౌతున్నాయి. అదే రకంగా, వ్యసనపరులైన పెద్దలు మరియు పేదల ఓట్లు, చౌకబారు ప్రలోభాలకు లొనై మరోరకంగా తమ పవిత్రతను కోల్పోతున్నాయి. అక్షరాస్యులు ఓట్లు సైతం, ప్రాంతం, కులం, మతం, బంధుత్వాల ప్రాతిపథికన విడిపోయి అనర్హుల పాలౌతున్నాయి. ఇక సాఫ్ట వేర్ వంటి జల్సా ఉద్యోగులు, పోలింగ్ రోజున ఇవ్వబడే శలవును సైతం వ్యక్తిగత అవసరాలకు వాడుకుంటూ, కనీసం ఓటువేయడానికి కూడా వెళ్ళకుండా బద్ధకిస్తున్నారు. అలాగే వలస కార్మికుల వంటి దినసరి వేతనజీవులు, తమ పొట్టకూటి యావతో, పోలింగ్ కి సైతం దూరమౌతూ ఓటును విస్మరిస్తున్నారు. ఇన్ని అవలక్షణాల మధ్య బేలట్ లో పడే ఓటు తానెన్నుకొనే అభ్యర్థి యొక్క గుణగణాలు ఇట్టే వల్లెవేయవచ్చు! ఇలా తరగతుల ప్రజలు, వారువేసుకొనే ఓటువల్ల వారికి తెలియకుండానే వారి అధోగతిని వారు ఆహ్వానించుకొన్నట్లే కదా!

స్వాతంత్ర్యపు తొలినాళ్ళలోనే ఈ దేశంలో అందరికీ అందుబాటుకొచ్చిన మన ఓటు ఏడు దశాబ్దాలు దాటినా కూడా అదే ఓటు తన పవిత్ర విలువను సంతరించుకోలేక సతమతమౌతూ ఉంది. కారణం, అన్నప్రాశననాడే ఆవకాయతిన్న పిల్లాడు, ఆరోగ్యం సదీర్ఘ విరోచనాల పాలైనట్లు, నేటికీ భారతీయ ఓటు తన నిజమైన విలువను కానలేకున్నది.

అభివృద్ధిచెందిన దేశాలు ఆదిలో తమ ప్రజలకు నాణ్యమైన శాస్త్రీయ విద్యయొక్క అవసరాన్ని గుర్తించి ఆదిశగా పౌరులకు ఉత్తమ విద్యనందించుడందా్వరా, ఉత్తమనాయకులకు మార్గం సుగమమై ప్రగతిబాటలో పయనించాయి. అదే భారతదేశం విషయానికొస్తే, ఇక్కడ నాణ్యమైన శాస్త్రీయ విద్యను ప్రజలకు నేటికీ అందించలేని దుస్థితి. సర్వరోగనివారిణి లాగా, ఉత్తమ విద్యే ఇక్కడా ఓటు యొక్క సక్రమ వినియోగానికి తారకమంత్రం.

ఐతే అరకొర విద్యార్హతలతో కూడిన ఓటర్లు ఎన్నుకొన్న అదే అరకొర చదవరులైన నాయకులు చేసే పాలనలో, ఎలాంటి దేశ ప్రగతిని ఆశించగలం? అందుకే తమకు విద్యాగంధం లోపించికూడా గద్దెనెక్కిన పెద్దలు, ఈదేశ ప్రగతిని కాంక్షించి తమ ప్రజలకు ఉత్తమ శాస్త్రీయ విద్యనందించి తద్వరా ప్రజలు తమ ఓటును విచక్షణతో వినియోగించి, ఉత్తమ నాయకులను ఎన్నుకొంటే, అనతికాలంలోనే ఈ దేశం అగ్రరాజ్యం కాగలదు. ఐతే చెట్టుముందా, విత్తుముందా అనే చందాన శాస్త్రీయ విద్య అందించడం ముందా లేక ఆదిశగా చట్టాలుచేసే నాయకగణం ముందా అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగానే మిగలకూడదనేది రచయిత ఆశావాదం!

**రచయిత: పొలమూరి ప్రసాదరావు**
**9440147978**
**సామాజిక, పర్యావరణ మరియు సాంకేతిక విషయ నిపుణుడు**

# ప్రతిజ్ఞ సృష్టికర్త పైడిమర్రి

ప్రతిజ్ఞ రాసిన 50 సంవత్సరాల తర్వాతగాని రచయిత పేరు వెలుగులోకి వచ్చింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అనేకమంది తెలంగాణ కవులు, రచయితలు వెలుగులోకి వచ్చారు. అటువంటి వారిలో ప్రతిజ్ఞ రచయిత పైడిమర్రి వెంకట సుబ్బారావు ఒకరు. ప్రతి సంవత్సరం మనం జనవరి 26 న గణతంత్ర దినోత్సవంని జరుపుకుంటాం. అంబేద్కర్ మహాశయుడు రచించిన రాజ్యాంగం 1950 జనవరి 26 న అమలులోకి వచ్చింది. ప్రతిజ్ఞ లో రాజ్యాంగ విలువలున్నాయి. దేశభక్తి గీతాలు మనలో ఉత్సాహాన్ని నింపుతాయి. స్వాతంత్ర ఉద్యమంలో వందేమాతరం సహా పలు గీతాలు ఆనాటి పౌరులలో దేశభక్తిని పెంచడానికి దోహదపడ్డాయి. స్వాతంత్ర ఉద్యమం అనంతరం వచ్చిన గీతాలలో ప్రతిజ్ఞకి అత్యంత ప్రాముఖ్యత ఉంది. 1962 లో చైనా, భారతదేశంల మధ్య యుద్ధం వచ్చినప్పుడు పౌరులలో దేశభక్తిని పెంచడానికి పైడిమర్రి ప్రతిజ్ఞ రాసారు. ఆయన ప్రతిజ్ఞతో పాటు పలు గ్రంథాలు రాశారు. ఆయన 1916 జూన్ 10 న జన్మించారు. పైడిమర్రి ప్రతిజ్ఞ విశిష్టమైనది. దేశభక్తి గీతాలకు, భారతదేశం నా మాతృభూమి ప్రతిజ్ఞకి తేడా ఉంది. దేశభక్తి గీతాలని రాగయుక్తంగా ఆలపిస్తాం. ప్రతి ఒక్కరు ప్రతిజ్ఞ చేస్తారు. ప్రతిజ్ఞ అంటే ఒక హామీ. అంటే ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడం. నల్గొండ జిల్లాలోని అన్నేపర్తి గ్రామానికి చెందిన ప్రముఖ కవి పైడిమర్రి వెంకట సుబ్బారావు 1962 లో ప్రతిజ్ఞ రాసారు. 1965 జనవరి 26 న భారత ప్రభుత్వం ప్రతిజ్ఞని జాతీయ ప్రతిజ్ఞగా ఆమోదించింది. కవిగా, రచయితగా, ప్రభుత్వ ఉద్యోగిగా, దేశభక్తుడిగా పైడిమర్రి పేరు పొందారు. మనం రోజూ భారత దేశం నా మాతృభూమి అని చిన్నప్పుడు పాఠశాలల్లో ప్రతిజ్ఞని ఆలపించాం. కానీ మనలో ఎంతమంది దేశంపట్ల అభిమానం కల్గిఉన్నాము. భారతీయులంతా నా సహోదరులు అని చదివాము. మనము పెద్దవారమయ్యాక మన తోటివారిని అలా చూడగలుతున్నామా? నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను అని ఆలపించాము. గురజాడ అన్నట్లు "దేశమంటే మట్టికాదోయ్, దేశమంటే మనుషులోయ్" అన్న మాట మనలో ఎంతమందికి గుర్తుంది. పైడిమర్రి ఆశించినట్లు మనం కులమతాలకు అతీతంగా దేశంతోపాటు, ఈ దేశ ప్రజలని ప్రేమిస్తున్నామా?

సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం అని చిన్నప్పుడు బాసలు చేసాం. ఈ దేశం అందరిది అని మనలో ఎంతమందికి గుర్తుంది. మనం ఒకప్పుడు ప్రదర్శించిన మత సామరస్యం ఇప్పుడేమైంది?

తల్లిదండ్రులని, ఉపాధ్యాయులని, పెద్దలందరిని గౌరవిస్తానని శపథం చేసాం. మరిప్పుడు అవన్నీ నీటి మూటలేనా? ప్రతివారితో మర్యాదగా ఉంటానని వాగ్ధానం చేసాం. మరి మనలో సహనం నశించిపోతుంది కదా!

నా ప్రజల పట్ల సేవానిరతితో ఉంటామని ప్రతిజ్ఞ చేసాం. ఇప్పుడది ఆచరణలో కన్పించడంలేదు. సోదరభావాన్ని, దేశభక్తిని పెంచే ప్రతిజ్ఞని ఆలపించటమే కాకుండా, ప్రతిజ్ఞ పదాలని పాటించాలి. అప్పుడే మనదేశం ఇతర దేశాలకు ఆదర్శంగా నిలుస్తుంది. ప్రతిజ్ఞని అందరిచేత పాడించాలి. ప్రతిజ్ఞ రచయితను పాలకులు గుర్తించాలి. ఆయన జీవితచరిత్రని దేశ వ్యాప్తంగా పుస్తకాలలో చేర్చాలి. ఆయన జయంతి, వర్ధంతి కార్యక్రమాల్ని పాఠశాలల్లో జరపాలి. ప్రతిజ్ఞని పాఠశాలల్లోనే కాకుండా, కళాశాలల్లో కూడా ఆలపించేవిధంగా చర్యలు తీసుకోవాలి. అప్పుడే మనం పైడిమర్రికి ఘనమైన నివాళులు అర్పించినట్లౌతుంది.

**నేడు ప్రతిజ్ఞ ఆమోద దినోత్సవం**

**యమ్. రామ్ ప్రదీప్**
**తిరువూరు**
**9492712836**

# బ్యాంకు మోసాలకు అడ్డుకట్ట ఎప్పుడు

దేశంలో బ్యాంకు మోసాలు పెరిగాయని భారతీయ రిజర్వు బ్యాంకు (ఆర్‌బిఐ) తాజా వార్షిక నివేదిక నిగ్గు తేల్చిన కఠోర వాస్తవం కలవరపరుస్తున్నది. మన ఆర్థిక రంగానికి మంచి రోజులు ఎన్నటికీ రావనే నిరాశకు దారి తీస్తున్నది. పంజాబ్ నేషనల్ బ్యాంకు (నీరవ్ మోడీ), గీతాంజలి గ్రూప్ (మెహుల్ చోక్సీ), ఐడిబిఐ (ఎయిర్ సెల్ మాజీ ప్రొమోటర్ సి శివశంకరన్), పంజాబ్ అండ్ మహారాష్ట్ర కోపరేటివ్ (పిఎంసి) బ్యాంకు వంటి కుంభకోణాలు, అంతకు ముందు భారీగా బ్యాంకు రుణాలు ఎగ్గొట్టి విదేశాలకు పారిపోయిన కింగ్ ఫిషర్ విజయ్ మాల్యా వంటి ఘరానా మోసగాళ్ల ఉదంతాలు దేశాన్నిగ్భ్రాంతికి గురి చేశాయి. కాంగ్రెస్ హయాంలో ఆర్థిక నేరాలు రికార్డు బద్దలు గొట్టాయని ఎద్దేవా చేసి తాము ఆ దుస్థితిని తొలగిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన బిజెపి సారథ్యంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం కూడా ఈ బ్యాంకు మోసాల ఉధృతికి అడ్డుకట్ట వేయలేకపోయిందని సందేహాతీతంగా నిరూపణ అవుతోంది. బ్యాంకు శ్కాంలను వీలైనంత తొందరగా గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని పాలకులు చేసిన వాగ్దానం గాలికి పేల పిండిలా ఎగిరిపోయింది. ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకున్నదోగాని వాటి ఫలితం మాత్రం పెదవి విరుపేనని రుజువవుతున్నది. ప్రజలు తమ కష్టార్జితాన్ని చిన్న చిన్న పొదుపు ఖాతాల్లో దాచుకుంటున్న సొమ్ము వేలాది కోట్ల రూపాయలకు చేరుకుంటున్నది. దానినంతటినీ మూటగట్టి బడా చోర్లకు ఫలహారంగా అర్పించడమే విధ్యుక్త ధర్మంగా బ్యాంకులు నడుచుకుంటున్నాయి. బ్యాంకు మోసాలు అంతకు ముందరి సంవత్సరం కంటే 2018-19 లో 15 శాతం పెరిగాయని రిజర్వు బ్యాంకు నివేదిక నిగ్గు తేల్చింది. గడచిన ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు మోసాల్లో ఇరుక్కున్న మొత్తం 73.8 శాతం పెరిగింది. 2017-18లో రూ. 41,167.04 కోట్ల కిమ్మత్తు గల 5916 కేసులు బయటప డగా, 201819లో రూ. 71,542.39 కోట్ల మేరకు 6801 కేసులు నమోదయ్యా యి. నీరవ్ మోడీ కేసు బయట పడిన తర్వాత బ్యాంకు మోసాలు చోటు చేసుకు న్న అనంతరం వీలైనంత తొందరగా వాటిని గుర్తించి బయటపెట్టాలని రిజర్వు బ్యాంకు గట్టి ఆదేశాలిచ్చింది. అయినా పరిస్థితిలో మార్పు రాలేదు. బ్యాంకుల సిబ్బంది, ఘరానా మోసగాళ్ల మధ్య అక్రమ బంధం మరింత బిగుసుకున్నదని స్పష్టపడుతున్నది. మోసాలను గుర్తించడానికి బ్యాంకులు సగటున 22 మాసాల సుదీర్ఘ వ్యవధి తీసుకుంటున్నాయి. ఎప్పటి మాదిరిగానే గత ఏడాది కూడా మోసాల జాబితాలో పబ్లిక్ రంగ బ్యాంకులే పై చేయిని సాధించాయి. తదుపరి స్థానంలో ప్రైవేటు బ్యాంకులు, మూడవ స్థాయిలో విదేశీ బ్యాంకులున్నాయి. మోసాలను అరికట్టడంలో విదేశీ బ్యాంకులు గణనీయమైన ప్రగతిని సాధించడం దేశీయ బ్యాంకుల చేతగాని తనాన్ని చాటుతున్నది. మోసాల కేసుల్లో 60 మంది ఎస్‌బిఐ సిబ్బందిని, 49 మంది హెచ్‌డిఎఫ్‌సి, 35 మంది యాక్సిస్ బ్యాంకు, 20 మంది పంజాబ్ నేషనల్ బ్యాంకు ఉద్యోగులను సస్పెండ్ చేశారు. జూన్ 2018 నాటికి దేశంలోని అన్ని బ్యాంకుల వసూలు కాని రుణ బకాయిలు రూ. 10 లక్షల కోట్లకు చేరుకున్నదంటే ప్రజాధనం దోపిడీ ప్రజాస్వామ్య పాలకుల కనుసన్నల్లోనే ఎంత దారుణంగా జరిగిపోతున్నదో అర్థం చేసుకోవచ్చు. మోసానికి గురైన లేదా తిరిగి చెల్లించ కుండా పేరుకుపోయిన రుణ బాకాయిల్లో రూ. లక్ష లోపు కిమ్మత్తు గలవి కేవలం 0.1 శాతం మాత్రమే కావడం గమనించాలి. గత్యంతరం లేని పరిస్థితుల్లో సాధారణ రుణ గ్రహీతలు ఎగ్గొడుతున్న లోన్ల కిమ్మత్తు బహు తక్కువ కాగా, ఆర్థిక బలం, అధికార శ్రేణుల మద్దతు గల ఐశ్వర్య వంతులు చేస్తున్న బ్యాంకు దగాలే అత్యధికమని బోధపడుతున్నది.

# త్వరలో రిమోట్ ఓటింగ్ మాక్ ట్రయల్స్

## వెల్లడించిన ఎన్నికల ప్రధాన కమిషనర్ సునీల్ అరోరా




**న్యూఢిల్లీ, జనవరి 25 (ప్రజా పాలన) :** భారత్‌లో రిమోట్ ఓటిం గ్ విధానాన్ని ప్రవేశపెట్టేందుకు త్వరలో మాక్ ట్రయల్స్ నిర్వహిం చనున్నట్లు భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ సునీల్ అరోడా తెలిపా రు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా చేసిన ప్రసంగంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించా రు. కట్టింగ్ ఎడ్జ్ టెక్నాలజీ ఆధా రంగా రిమోట్ ఓటింగ్‌పై పరిశోధ నలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. "ప్రస్తుతం రిమోట్ ఓటింగ్‌పై పరిశోధనల్లో మంచి పురోగతి కన్పిస్తోంది. త్వరలో వీటి మాక్ ట్రయల్స్ ప్రారంభమవను న్నాయి. ఈ ప్రాజెక్టు కోసం ఎన్ని కల కమిషన్ ఐఐటీ మద్రాస్‌తో కలిసి పనిచేస్తోంది. రిమోట్ ఓటిం గ్ అందుబాటులోకి వస్తే దూర ప్రాంతాల్లో ఉన్న ఓటర్లు తమ నియోజకవర్గాల్లోని పోలింగ్ స్టేషన్ల కు వెళ్లకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చు." అని పేర్కొన్నారు. డెడికేటెడ్ ఇంటర్నెట్ లైన్స్‌లు, బయోమెట్రిక్ పరికరాలు, వెబ్ కెమేరాలతో ఈ రిమోట్ ఓటింగ్ విధానం పనిచేస్తుందని ఎన్నికల మాజీ డిప్యూటీ కమిషనర్ సందీప్ సక్సేనా గతంలో తెలిపారు. ఈ సౌలభ్యాన్ని వినియోగించుకొ నేందుకు ఓటర్లు ముందుగా తమకు కేటాయించిన ప్రాంతానికి, వారికి కేటాయించిన సమయంలో చేరుకోవాలని ఆయన అన్నారు. రిమోట్ ఓటింగ్ అంటే ఇంటి నుంచి ఓటు వేయడం కాదన్నారు. ఓటు వినియోగించుకొనే ముందు బ్లాక్ చైన్ టెక్నాలజీతో అనుసంధానమైన ఈ-బాలెట్ పేపర్ వస్తుందన్నారు. ఓటును వినియోగించుకున్న తర్వాత ఓటరుకు, వివిధ రాజకీయపార్టీలకు ఆ నోటిఫికేషన్ వెళ్తుందని అధికారులు వెల్లడించారు. రిమోట్ ఓటింగ్‌లో వేసిన ఓట్లను లెక్కింపుకు ముందు సురక్షితంగా ఉన్నాయా లేదా అని పరీక్షిస్తారన్నారు. ఈ రిమోట్ ఓటింగ్‌ను వినియోగించుకొనేందుకు ఓటర్లు ముందుగా సంబంధిత రిటర్నింగ్ అధికారి వద్ద నమోదు చేసుకోవాల్సిఉంటుందని వారు తెలిపారు. మరోవైపు ఈ- ఓటరు కార్డును సోమవారం నుంచి కేంద్రం అందుబాటులోకి తీసుకురానుంది. దీనిని మొబైల్‌లోనూ, కంప్యూటర్లలోనూ డౌన్‌లోడ్ చేసుకొని ప్రింట్ తీసుకోవచ్చని ఈసీ తెలిపింది. జనవరి 25 సోమవారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా దీనిని అందుబాటులోకి తీసుకురానున్నారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞలో మడుపల్లి ఉపాధ్యాయులు



మధిర, జనవరి 25, ప్రజాపాలన : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మడపల్లి నందు జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా లిప్రధానోపాధ్యాయులు కోలా పద్మావతిలి ఆధ్వర్యంలో సిబ్బంది ప్రతిజ్ఞ చేయడం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో లిపాఠశాల సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులు కారుమంచి కృష్ణయ్యలి మాట్లాడుతూ ప్రజాస్వామ్య విజయవంతానికి ఎన్నికల్లో ఓటరు యొక్క చైతన్యవంతమైన ఆలోచనలు,ఆచరణ అభివృద్ధికి బాటలు వేస్తాయని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన మనదేశంలో ప్రజాస్వామ్యం విజయవంతం కావడంలో ఓటరుదే కీలకపాత్ర అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బూసా కోటేశ్వరరావు, తోట జ్యోతిర్మయి, కర్నాటి కృష్ణ వేణి, బొందుల చైతన్య మరియు సిబ్బంది లూర్ధూ, నరసింహా రావు పాల్గొన్నారు

## సబ్ జైల్ లో ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమం

మధిర, జనవరి 25, ప్రజాపాలన : ఈ రోజు జాతీయ ఓటరు దోత్సవాన్ని పురసకరించుకుని సబ్ జైల్ మధిర లో సబ్బంది అందరూ ఓటరు ప్రతిజ్ఞ చేయడమైనది. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ శ్రీ యన్ ప్రభాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఓటు అనేది ఒక బుల్లెట్ లాంటిది అని దాన్ని సక్రమంగా గురి చూసి వాడినప్పుడు ఉత్తమ ఫలితం ఉంటుందన్నారు. అలాగే ప్రతి ఒక్క వ్యక్తి ప్రతి ఎలక్షన్ లో తమ యొక్క అమూల్యమైన ఓటు వేసి ప్రజా స్వామ్య విలువలు కాపాడటంలో తమ వంతు పాత్ర పోషించాలని హితవపలికారు.

## విధుల్లో అలసత్వం వహించిన పలువురి పై కలెక్టర్ చర్యలు

మంచిర్యాల జిల్లా ప్రతినిధి,జనవరి 25, ప్రజాపాలన :జిల్లాలోని విధి నిర్వహణలో అలసత్వం వహించిన వారి పై చర్యల్లో భాగంగా పలువురు ను నస్పెండ్ చేస్తూ సోమవారం జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి ఉత్తర్వులు జారీ చేశారు. మందమర్రి మండలం పొన్నారం గ్రామపంచాయతీ పల్లె ప్రగతి పనులలో భాగంగా చేపట్టిన కంపోస్ట్ షెడ్, డంపింగ్ యార్డు, శ్మశానవాటిక పనులలో అలసత్వం వహించినందుకు గాను నర్పంచ్ నంకె లక్ష్మి, చెన్నూర్ మండలం సోమన పెల్లి గ్రామపంచాయతీ పరిధిలో నర్పంచ్, సిబ్బంది జీతాలతో పాటు పల్లె ప్రగతి అభివృద్ధి పనులు జరుగడానికి అవసరమైన చెక్కులపై నంతకం చేయకుండా నిబంధనలను విరుద్ధంగా ప్రవర్తించినందుకు గాను ఉప సర్పంచ్ తుమ్మల మహేందర్ రెడ్డి, బెల్లంపల్లి మండలం అంకుశం గ్రామపంచాయతీలో చేపడుతున్న పల్లెప్రగతి, తెలంగాణకు హరితహారం కార్యక్రమాలలో భాగంగా నర్సరీ నిర్వహణపై నిర్లక్ష్యం వహించినందుకు గాను కార్యదర్శి ఎ.జగదీశను సస్పెండ్ చేస్తూ తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు సూచించారు.

# రాజకీయాలకు అతీతంగా పోరాడదాం - కేసన



**గుడ్లవల్లేరు, ప్రజాపాలన :** మండలంలోని కౌతవరం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షుడు కేశన శంకరరావు మాట్లాడుతూ 70 పదుల స్వాతంత్ర భారతదేశంలో బీసీలకు నేటికీ రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించలేదని చట్టసభల్లో జనాభా ప్రకారం రిజర్వేషన్లు సాధించడానికి మూడు దశాబ్దాలుగా ఉద్యమాలు చేస్తున్నా ఏ ప్రభుత్వాలు బిసి వర్గాలకు న్యాయం చేయటం లేదని చట్టసభల్లో రిజర్వేషన్ల కొరకు స్థానిక సంస్థల రిజర్వేషన్లు పెంపుకు రాజకీయంగా బీసీలు నూతన శకం దిశగా ప్రయాణించటానికి రాజకీ య పార్టీలకు అతీతంగా బీసీలు అందరూ కలిసి పోరాడవలసిన సమయం ఆసన్నమైనదని ఆయన పిలుపునిచ్చారు. భారతదేశం ప్రపంచంలోని అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమని దేశ జనాభాలో 50 శాతం పైగా ఉన్న బీసీలకు విద్య ,ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాలలో జనాభా ప్రకారం భాగస్వామ్యం నేటికీ లభించలేదని, ఓట్లు వెయ్యటానికి వాటా ఇచ్చారు, శ్రమశక్తి లో వాటా ఇచ్చారు, పన్నులు కట్టడానికి వాటా ఇచ్చారు, విదేశీ అప్పుల్లో వాటా ఇచ్చారు కానీ రాజ్యాధికారంలో వాటా ఎందుకు ఇవ్వటం లేదని సంపదలో వాటా ఎందుకు ఇవ్వటం లేదని ప్రశ్నించారు. విద్యా ఉద్యోగాలలో 27 శాతం రిజర్వేషన్లు కల్పించినా అవి ఆచరణలో మాత్రం నేటికీ అమలు కావడం లేదని రాష్ట్రస్థాయిలో పంచాయితీ, మున్సిపల్ ఎన్నికల్లో స్వాతంత్రం వచ్చిన మూడు దశాబ్దాలకు గాను 34 శాతం రిజర్వేషన్లు కల్పించామని వాటిని 50 శాతానికి పెంచాలని గత రెండు దశాబ్దాలుగా బీసీలు పోరాడుతుంటే ఇరవై నాలుగు శాతానికి తగ్గించి బీసీలను రాజకీయంగా అణచివేసే ధోరణిలో ఈ ప్రభుత్వాలు పని చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం సేకరించిన గణాంకాల ప్రకారం పార్లమెంటు సభ్యులు గానీ దేశంలో అన్ని రాష్ట్రాల శాసన సభ్యుల వివరాల ప్రకారం బిసిలు ప్రాతినిధ్యం 12 శాతానికి మించి లేదని తెలిపారు .29 రాష్ట్రాలలో 18 రాష్ట్రాలు నుంచి ఒక బీసీ పార్లమెంటు సభ్యుడు కూడా లేదని అలాగే రెండు వేల ఆరు వందల బిసి కులాల్లో 2550 కులాల నుంచి ఒక్కరూ కూడా ఇంత వరకు పార్లమెంటు గేటు దాటలేదని ఇది ప్రజాస్వామ్యానికి పూర్తిగా విరుద్ధమని,ఇది ప్రజాస్వామ్యమా? లేక ధనస్వామ్యమా అని ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని ప్రవేశపెట్టి ఏడు పదులు దాటుతున్నా వెనకబడిన వర్గాలకు ఇప్పటివరకు ఏ ప్రధాన మంత్రి న్యాయం చేయడం లేదని నేడు కేంద్రంలో ఉన్న బీసీ ప్రధాని అయినా బీసీల హక్కుల కోసం వారి రాజకీయ అధికారం కోసం నూతన సంస్కరణలను తీసుకు రావాలని కోరారు .అలాగే రాష్ట్రంలో బీసీలకు ప్రత్యామ్నాయంగా ఒక రాజకీయ వేదిక ఎంతో అవసరమని ఆ దిశగా రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్క బీసీ కలిసి రావాలని వారు కోరారు .ఆ రాజకీయ వేదికకు మేధోమథనం జరుగుతోందని త్వరలో ఆ వివరాలు తెలుపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు యు ఎన్ వి నాగలింగం ,కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి వీరంకి గోకర్ణేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ శొంఠి కుమారస్వామి, మచిలీపట్నం పార్లమెంట్ అధ్యక్షులు ముర్ల మహీధర్, కృష్ణా జిల్లా అధికార ప్రతినిధి పంతంగి శివ నాగేశ్వరరావు, గుంటూరు జిల్లా అధ్యక్షులు పరసా రంగనాథ్, విజయవాడ పార్లమెంట్ అధ్యక్షులు కాకు మల్లికార్జున యాదవ్ బీసీ నాయకులు మేక వెంకటేశ్వరరావు, పెడన నియోజకవర్గ అధ్యక్షులు కె వి సత్యనారాయణ, జిల్లా మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ ఉస్మాన్ భాష, పెడన బీసీ నాయకులు రైతుల ప్రసాదు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పును టీడీపీ స్వాగతిస్తుంది : మాజీ ఎమ్మెల్యే సౌమ్య



**నందిగామ జనవరి 25 ప్రజా పాలన :** ఆంధ్రప్రదేశ్ లో రాజ్యాంగ ఉల్లంఘన జరిగిందని మైలవరం నియో జకవర్గం రెడ్డిగూడెంలో మొదటివిడత నోటిఫికేషన్ లో సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్లు స్వీకరించకుండా రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడ్డారనిఉమా ఆరోపించారు. ఈ సందర్భంగా మాజీ శాసన సభ్యురా లు శ్రీమతి తంగిరాల సౌమ్య మాట్లాడుతూ151 సీట్ల అహంకారంతో ఉన్మాద రా జకీయాలతో మయసభ లో దుర్యోధనుడిలా వైఎస్ జగన్ భంగపడ్డాడు. కొంత మంది ఉద్యోగ సంఘాల నాయకులను అడ్డం పెట్టు కుని ఎన్నికల కమిషనర్ ను బెదిరించారు. సుప్రీంకోర్టు వ్యాఖ్యలపై తాడేపల్లి రాజప్రసాదంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారుప్రజాస్వామ్యంలో ప్రజా స్వామ్యం గెలుస్తుంది తప్ప ని యంతలు గెలవరు. 151సీట్లకంటే రాజ్యాంగం గొప్ప దని తేట తెల్లమయ్యిందిరాజ్యాంగ విచ్ఛిన్నం చేయడానికి కోట్ల రూ పాయల ప్రజల డబ్బు ఖర్చు పెట్టా రుగవర్నర్ ఈ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలి. రాజ్యాంగ ఉల్లం ఘనకు పాల్పడిన అధికారులపై చ ర్యలు తీసుకోవాలి. కేంద్ర బలగాల పహారాలో స్వేచ్ఛగా, స్వతంత్రంగా ఎన్నికలు జరగాలిఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ తెదేపా నేతలు యేచూరి రాము తదితరులు పాల్గొన్నారు

## వివాహ వేడుకలో ఎమ్మెల్యే మొండితోక జగన్



**చందర్లపాడు, జనవరి 25 ప్రజాపాలన :** చందర్లపాడు రూరల్ పొక్కునూరు గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చెరుకూరి భాగ్యరావు కుమారుడి వివాహ వేడుకలోఎమ్మెల్యే డా"మొండితోక జగన్ మోహన్ రావు పాల్గొని నూతన వధూవరులను ఆ శీర్వదించి ,శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వే డు కలో గ్రామ వైసిపి నాయకులు కొమ్మినే ని.మహీంద్రా ,వేల్పుల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా డా. మిర్యాల వెంకట రమణయ్య



**విజయవాడ, జనవరి 25 (ప్రజాపాలన) :** విజయవాడ లోని మాల మహా నాడు రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు యువ ఉద్యమ నేత జాతీయ మానవ హక్కుల పరిరక్షణ అవార్డు గ్రహిత నత్తా యోనా రాజు చేతులమీదగా నెల్లూరుకు చెందిన పివి రావు తో పయనించిన వ్యక్తి హైదరాబాద్‌లో గుర్రాలతో తొక్కపడ్డ వ్యక్తి ఉద్యమ నాయకుడు డా. మిర్యాల వెంకట రమణయ్యని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా నియమించడం జరిగింది, మరియు అదే జిల్లాకు చెందిన ఉద్యమ నాయకులు నిరంతరం పోరాటం చేసే వ్యక్తి ఘంటా నరసింహులు ని మాల మహానాడు నెల్లూరు జిల్లా జనరల్ సెక్రెటరీగా నెల్లూరు ఇన్చా ర్జిగా, కర్నూలు ఇన్చార్జిగా నియమిం చడం జరిగింది ఈ కార్యక్రమం లో సత్తెనపల్లి కిషోర్ కృష్ణా జిల్లా మాల మహానాడు అధ్యక్షులు మరియు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించిన జిల్లా ఎస్పీ ఫకీరప్ప

**ఎమ్మిగనూరు ప్రజాపాలన న్యూస్ :** ఎమ్మిగనూరు అర్బన్ పోలీస్ స్టేషన్ నందు జిల్లా ఎస్పీ ఫకీరప్ప చేతుల మీదుగా మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించి, స్టేషన్ అవరణంలో మొక్కలు నాటి స్టేషన్ లోని రికార్డులను పరిశీలన, ఎమ్మిగనూరు టౌన్ లోని దాతల సహకారంతో వివిధ కూడలిలో ఏర్పాటుచేసిన సి సి టీవీ కెమెరాలు పనితీరును పరిశీలించారు. అనంతరం పోలీస్ క్వార్టర్స్ లో ఏర్పాటుచేసిన వాలీబాల్ కోర్టులో పోలీస్ టీం వర్సెస్ టౌన్ టీంతో ఫ్రెండ్లీ గా వాలీబాల్ గేమ్ ఆడి గెలుపొందిన టౌన్ టీంకు ఎస్పీ చేతుల మీదుగా షీల్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ గౌతం శాలి, ట్రైనింగ్ ఎస్పి ప్రతాప్ శివ కిషోర్, డి.ఎస్.పి కె ఎస్ వినోద్ కుమార్, పట్టణ సీఐ శ్రీనివాస్ నాయక్, రూరల్ సిఐ మంజునాథ్, నంద్యాల ట్రాఫిక్ సీఐ ప్రభాకర్ రెడ్డి, టౌన్ ఎస్ ఐ లు వెంకట్ రాముడు, ప్రసాద్, రూరల్ ఎస్ఐ రామ సుబ్బయ్య, ట్రాఫిక్ ఎస్ఐ అబ్దుల్ జహీర్ నందవరం ఎస్సై నాగరాజు, మరియు పోలీస్ సిబ్బంది, సచివాలయం మహిళా పోలీసులు పాల్గొన్నారు

## బాంబే హైకోర్టు తీర్పును సవరించాలి



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి25, ప్రజాపాలన :మహిళల స్వేచ్ఛను , వారి బద్రతను ప్రశ్నార్ధకం గా మార్చే బాంబే హైకోర్టు తీర్పును సవరించాలని మంచిర్యాల జిల్లా జాతీయ మహిళా ఉపాధ్యాయుల ఫోరం సభ్యులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. దుస్తుల మీద నుంచి శరీర భాగాలు తాకితే అది లైంగిక వేధింపు కాదని నేరుగా తాకితేనే లైంగిక వేధింపు గా పరిగణించాలని ఈ మధ్య కాలంలో బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పు ను పూర్తిగా వ్యతిరేకిస్తున్నమని , దీనిని మంచిర్యాల జిల్లా జాతీయ మహిళా ఉపాధ్యాయుల ఫోరం పక్షాన ఖండిస్తున్నామని మంచిర్యాల జిల్లా నాయకురాళ్ళు శాంతి కుమారి, మేరి సుజాత ..లావణ్య భాను,,సుమన ,, సుధా లు పేర్కొన్నారు. ఈమధ్య 12 ఏళ్ల బాలికపై 39 ఏళ్ల వ్యక్తి లైంగిక వేధింపులకు పాల్పడిన సందర్భంగా ఆ కేసు విచారణలో ఇలాంటి తీర్పు ఇవ్వడం సమంజసం కాదని వారు పేర్కొన్నారు. ఈ తీర్పును వెంటనే సవరించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఏకసభ్య కమీషన్ సభ్యురాలు మహిళా న్యాయమూర్తి అయిఉండీ ఇలాంటి తీర్పు ఇవ్వడానికి ఏ మాత్రం నంకోచించకపోవడం ఆవెం ఆలోచన స్థాయి, ఆధిపత్యభావజాలమే కారణం అని విమర్శించారు. ఇలాంటి తీర్పు ఇచ్చిన ఆవెం మానవతకే మచ్చ అని , ఈమధ్య ఉన్నత స్థానాల్లో ఉంటున్న అనేక మంది మహిళల ఆలోచనా ధోరణి బాధితులనే తప్పుపట్టేదిగా ఉంటున్నయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక కమిటీ ల్లో ఉంటున్న మహిళలు కూడా బాధితులనే ప్రశ్నల వర్షం కురిపించి బాధపెట్టి చివరకు కంప్లయింట్ వెనక్కి తీసుకునేలా చేస్తున్న సంఘటన లు ఉన్నాయని వారు తెలిపారు. సమాజంలో మనుధర్మ శాస్త్ర భావజాలాన్ని రూపుమాసిపోయేలా సామాజిక ఉద్యమాలు పెద్ద ఎత్తున రావాలని , పీడిత,తాడిత జనాల పట్ల,స్త్రీల పట్ల ఉన్న తేలిక భావం పోవాలంటే మహిళా చైతన్యం రావాలని అన్నారు. హక్కుల పట్ల,చట్టాల పట్ల అవగాహన , ఐకమత్యం చాలా పెరగాల్సిఉందని పేర్కొన్నారు. మహిళలల వ్యతిరేక కోర్ట్ తీర్పును ఖండించాలని , అలాంటి తీర్పుకు అవకాశం కల్పించిన పోక్సో చట్టాన్ని సమూలంగా సవరించాల్సిందే నని వారు అన్నారు.

## జాతీయ ఓటర్ దినోత్సవ ర్యాలీ




**వేటపాలెం, ప్రజాపాలన:** జాతీయ వోటర్ దినోత్సవం సందర్భంగా తహసీల్దార్ కె ఎల్ మహేశ్వరరావు ఆధ్వర్యంలో వేటపాలెం గ్రామంలో బాలికల పాఠశాల నుంచి గడియార స్తంభం సెంటర్ వరకు సోమవారం ర్యాలి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ 11వ జాతీయ వోటర్ దినోస్థావాన్ని ఉద్దేశించి మాట్లాదడారు. అంబేద్కర్ విగ్రహం వద్ద ఉపాధ్యాయులు, విద్యార్థులు మనవహారంగా ఏర్పడి, అనంతరం మండల అభివృద్ధి అధికారి కె నేతాజీ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తహశీల్దార్ లింగమహేశ్వర రావు అందరిచే ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. ప్రజా స్వామ్యంలో ఓటు హక్కు బలమైన ఆయుధమని, ఓటు వేయుట మరిచినట్లయితే నిన్ను నువ్వు మరచినట్లే, ఓటు అమ్ముకున్నవాడు కూర్చొన్న కొమ్మను నరికినట్లే, 18 సంవత్సరాలు నిండిన ప్రతి భారతీయుడు ఓటు హక్కు పొందడం తప్పని సరి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 70 ఏళ్ల వయస్సులో మళ్లీ పాదయాత్ర



**విజయవాడ, జనవరి 25, (ప్రజాపాలన) :** ఏం చేయాలో పాలుపోవడం లేదు. జగన్ దూకుడు మీద ఉన్నాడు. టీడీపీ పూర్తిగా డీలా పడిపోయింది. జగన్ సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ అన్ని వర్గాలకు దగ్గరవుతున్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు కీలకంగా మారాయి. తెలుగుదేశం పార్టీ పరిస్థితి చూస్తే ఏవిధంగా చూసినా అర్థం కాకుండా ఉంది. ఒకవైపు బీజేపీ టార్గెట్ చేస్తుండటం, మరోవైపు పార్టీ నేతలు కూడా సహకరించక పోతుండటంతో చంద్రబాబుకు కంటి మీద కునుకు లేకుండా చేస్తుంది. టీడీపీ అధినేత చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారంటున్నారు. మరోసారి పాదయాత్రకు సిద్ధమవుతున్నారు. పాదయాత్ర ద్వారానే మళ్లీ ప్రజలకు చేరువకావాలని, క్యాడర్‌లో జోష్ నింపాలని చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆయన గతంలోనూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మీకోసం పాదయాత్రను చేశారు. ఇప్పుడు మరోసారి రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించాలని చంద్రబాబు భావిస్తున్నారు. ఈ మేరకు సీనియర్ నేతలకు చంద్రబాబు చెప్పినట్లు తెలిసింది. జమిలి ఎన్నికలు ఉండే అవకాశముండటంతో వీలయినంత త్వరగానే పాదయాత్ర ప్రారంభించాలని చంద్రబాబు భావిస్తున్నారట. తొలుత యువనేత లోకేష్ సైకిల్ యాత్ర చేయాలని నిర్ణయించారు. కానీ చంద్రబాబు యాత్ర చేస్తేనే సానుభూతి వస్తుందని ఎన్నికల వ్యూహకర్తలు కూడా చెప్పడంతో ఆయనే పాదయాత్ర చేయాలని నిర్ణయించారట. ఇందుకు రూట్ మ్యాప్ ను కూడా రూపొందించాల్సిందిగా పార్టీ ముఖ్యనేతలను ఆదేశించారని తెలిసింది.పాదయాత్ర ప్రతి మండల కేంద్రం టచ్ అయ్యేలా చూడాలని చంద్రబాబు చెప్పారని తెలుస్తోంది. అయితే దీనిపై సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నారు. పాదయాత్ర కారణంగా 70 ఏళ్ల వయసులో చేశారని ప్రజల్లో సానుభూతి వస్తుందని, అలాగే పార్టీ క్యాడర్‌లో కూడా ఉత్సాహం పెరుగుతుందని చంద్రబాబు భావిస్తున్నారు. లోకేష్ యాత్రకు నో చెప్పి తానే స్వయంగా బయలుదేరాలని చంద్రబాబు నిర్ణయించినట్లు తెలుస్తోంది. అయితే ఎప్పుడు? ఎక్కడ నుంచి అనేది మాత్రం త్వరలో తెలియనుంది. అమరావతి నుంచే పాదయాత్ర ప్రారంభించాలని చంద్రబాబు భావిస్తున్నారు.

# యడ్డీ బలపడుతున్నారా?



**బెంగళూర్, జనవరి 25, (ప్రజాపాలన) :** కర్ణాటక ముఖ్యమంత్రి యడ్యూరప్ప తన పంతం నెగ్గించుకున్నారు. మూడో దఫా మంత్రి వర్గ విస్తరణను చేపట్టారు. అయితే విస్తరణ తర్వాత యడ్యూరప్పపై మరింత అసంతృప్తి తలెత్తింది. పార్టీ అధినాయకత్వం సూచనల మేరకు యడ్యూరప్ప విస్తరణ జరపడంతో కొంతకాలం యడ్యూరప్ప పదవికి ఢోకా ఏమీ లేదని తేలింది. తొలి నుంచి తాను పట్టుబడుతున్న వారిలో కొందరికి యడ్యూరప్ప అవకాశం కల్పించారు. యడ్యూరప్ప ప్రభుత్వం ఏర్పడటానికి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాజీనామా చేయడమే. అందుకే వారికి మంత్రి పదవులు ఇవ్వాలని యడ్యూరప్ప తొలి నుంచి పట్టుబడుతున్నారు. ఉప ఎన్నికల్లో ఓటమి పాలయిన వారిని, పోటీ చేయలేకపోయిన వారికి యడ్యూరప్ప ఎమ్మెల్సీ అవకాశం కల్పించారు. కానీ వారిని మంత్రివర్గంలోకి తీసుకోవడానికి బీజేపీలో ఒక వర్గం అంగీకరించలేదు. దీంతో అధిష్టానం కొన్ని నెలల పాటు మంత్రివర్గ విస్తరణను పక్కనపెట్టింది. చివరకు యడ్యూరప్ప అమిత్ షాతో భేటీ అయి మంత్రి వర్గ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ తెచ్చుకున్నారు. తన ప్రభుత్వం ఏర్పడటానికి సహకరించిన ముగ్గురికి యడ్యూరప్ప తన కేబినెట్ లో స్థానం కల్పించారు. దీంతో అసంతృప్తి మరోసారి తలెత్తింది. తొలి నుంచి యడ్యూరప్ప ఆలోచనను వ్యతిరేకిస్తున్న బీజేపీ నేత బసవగౌడ యత్నాల్ నిప్పులు చెరిగారు. బ్లాక్ మెయిల్ చేసిన వారికే యడ్యూరప్ప పదవులు ఇచ్చారని, పార్టీ కోసం పనిచేసిన వారిని పట్టించుకోలేదని ఆయన ఆరోపించడం విశేషం. అయితే యడ్యూరప్ప మంత్రి వర్గ విస్తరణ చేపట్టిన తర్వాత అసంతృప్తి మరింత పెరిగే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఒకానొకదశలో యడ్యూరప్పను ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పిస్తారన్న ప్రచారం కూడా జరిగింది. ముఖ్యమంత్రి యడ్యూరప్పపై విశ్వనాథ్, అరవింద బెల్త్, సతీష్ రెడ్డి, రామదాసు, తిప్పారెడ్డి, రేణుకాచర్యా, రాజుగౌడ వంటి నేతలు బహిరంగంగానే తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. ముమ్మందు ఇది ఎటువంటి పరిస్థితులకు దారితీస్తుందోచూడాల్సి ఉంది.

# ఇద్దరు కూతుర్లను హతమార్చిన తల్లిదండ్రులు

**మదనపల్లె జనవరి 25, (ప్రజాపాలన) :** చిత్తూరు జిల్లా మదనపల్లె గ్రామీణ మండలం అంకిశెట్టిపల్లె పంచాయతీ శివనగర్లో ఆదివారం రాత్రి దారుణం వెలుగు చూసింది. క్షుద్రపూజలు పేరుతో కన్న బిడ్డలనే దారుణంగా హత్య చేసిన ఘటన సంచలనం కలిగించింది శివనగర్కు చెందిన ఎన్.పురుషోత్తం నాయుడు మదనపల్లె ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో వైస్ ప్రిన్సిపల్గా పనిచేస్తున్నారు. ఇతని భార్య పద్మజ ఓ విద్యాసంస్థ కరస్పాండెంట్, ప్రిన్సిపల్గా పని చేస్తున్నారు. వీరికి అలేఖ్య (27), సాయిదివ్య (22) పిల్లలున్నారు. వీరిలో పెద్ద కుమార్తె బోపాల్లో పీజీ చేస్తుండ, చిన్నకుమార్తె బీబీఏ పూర్తి చేసి ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ అకాడమీలో సంగీతం నేర్చుకుంటోంది. వీరంతా గత ఏడాది ఆగస్టులో శివనగర్లో నూతనంగా నిర్మించిన ఇంట్లోకి వచ్చారు.

ఇంట్లో తరచూ పూజలు చేసేవారని స్థానికులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి కూడా ఇంట్లో పూజలు నిర్వహించి మొదట చిన్నకుమార్తె సాయిదివ్యను శూలంతో పొడిచి చంపేశారు. తర్వాత పెద్దకుమార్తె అలేఖ్య నోటిలో రాగి చెంబు పెట్టి డంబెల్తో కొట్టి హతమార్చారు. తల్లి తండ్రులు కు క్షుద్రపూజలు పై ఆసక్తి అధికంగా ఉండటంతో కన్న బిడ్డలు పైనే వారు క్షుద్ర పూజలు ప్రయోగం చేసినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా ఇద్దరు ఆడపిల్లలు పైనే వారు క్షుద్రపూజలు పేరుతో కిరాతకంగా దారుణ హత్య చేసినట్లు తెలుస్తోంది. హత్యా స్థలం లో రెండు గదుల్లో అచేతనంగా హత్యకు గురైన ఘటన వెలుగు చూసింది. ఈ విషయాన్ని పురుషోత్తం నాయుడు తాను పనిచేసే కళాశాలలో ఓ అధ్యాపకుడికి చెప్పడంతో ఆయన ఇంటి వద్దకు చేరుకుని పరిస్థితిని గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు.

# బీజేపీ గూటికి కళావెంకట్రావు



**శ్రీకాకుళం, జనవరి 25, (ప్రజాపాలన) :** బీజేపీ ఇపుడు రైట్ డైరెక్షన్ లోనే వెళ్తోంది. ఎందుకంటే ఆ పార్టీ ఏపీ ప్రెసిడెంట్ సోము వీర్రాజును ఎంపిక చేయడమే కారణం. సోము ఆర్ఎస్ఎస్ నేపథ్యం కలిగిన నాయకుడు మాత్రమే కాదు ఏపీలో బీజేపీని పటిష్టం చేయాలన్న పంతం పట్టుదల కలిగిన వాడు. మరో వైపు టీడీపీ పొడ బొత్తిగా గిట్టని వాడు, కలలో అయినా చంద్రబాబుతో కలవని వాడు. దాంతో ఏపీలో మారుతున్న రాజకీయ పరిణామాలను సొమ్ము చేసుకోవడానికొ సోము వేగంగా పావులు కదుపుతున్నారు. అవి అటు తిరిగి ఇటు తిరిగి ఏపీలో తెలుగుదేశం పార్టీకి పెను సవాల్ గా మారనున్నాయి అంటున్నారు. ఏపీ టీడీపీలో సీనియర్ మోస్ట్ నేత, ఏపీ టీడీపీ మాజీ ప్రెసిడెంట్ కిమిడి కళా వెంకటరావు మీద బీజేపీ కన్ను పడింది. ఆయనకు ఉత్తరాంధ్రలో మంచి బలం, బలగం ఉంది. పైగా ఆయన బంధువులు శ్రీకాకుళం నుంచి విజయనగరం దాకా ఉన్నారు. వారంతా రాజకీయాల్లోనే ఉన్నారు. ఒక్క కళా వెంకట్రావును కదిలిస్తే బెటాలియన్ మొత్తం అటు నుంచి ఇటు తిరుగుతుంది అంటున్నారు. అందుకే సోము వీర్రాజు బుర్ర పాదరసంలా పనిచేస్తోందని చెబుతున్నారు. కళా వెంకట్రావును ఇంటిని వెళ్ళి మరీ కాషాయం కండువా కప్పడానికి సోము రెడీ అయిపోయారు. టీడీపీలో కళా వెంకటరావు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారని వార్తలు వస్తున్నాయి. ఆయన గతంలో మాదిరిగా పార్టీలో చురుకుగా లేరు అంటున్నారు. కళా వెంకటరావుని దించేసి ఆయనకు సొంత పార్టీలో ప్రత్యర్ధి అయిన అచ్చెన్నాయుడుకి ఏపీ టీడీపీ ప్రెసిడెంట్ కిరీటం చంద్రబాబు పెట్టారు. నాటి నుంచే కళా వెంకట్రావు రగిలిపోతున్నారు అంటున్నారు. చంద్రబాబు తనను అవమానపరచారని కూడా ఆయన కుములుతున్నారు.

తనకంటే జూనియర్ అయిన అచ్చెన్నకు పార్టీ పగ్గాలు అప్పగించడాన్ని జీర్ణించు కోలేకపోతున్నారని టాక్. చాన్స్ దొరికితే టీడీపీకి బాబుకు గట్టి ఝలక్ ఇవ్వాలని కూడా కళా వెంక ట్రావు డిసైడ్ అయ్యారని అంటున్నా రు. ఇదిలా ఉంటే కళా వెంకట రావుతో పాటు ఉత్తరాంధ్రాలో ఉన్న మాజీ మంత్రి పడాల అరుణను కూడా టీడీపీ నుంచి వేరు చేయా లని సోము వీర్రాజు గట్టిగానే ట్రై చేస్తున్నారు. ఆమె కూడా కాపు సామాజిక వర్గానికి చెందిన సీనియర్ నేత. ఆమె వస్తే గజపతినగరం విజయనగరం నియోజకవర్గాల్లో బీజేపీకి ప్లస్ అవుతుంది. అదే టైంలో టీడీపీకి భారీ షాక్ తగులుతుంది. ఇక విజయనగరం మాజీ ఎమ్మెల్యే మీసాల గీతను కూడా బీజేపీలోకి తీసుకువచ్చే ప్రయత్నాలు జోరుగా సాగుతున్నాట. అందరి కంటే ముందు పెద్ద తలకాయ కళా వెంకట్రావును పార్టీలోకి తెస్తే ఉత్తరాంధ్రాలో టీడీపీ కోటను కుప్ప కూల్చవచ్చునని సోము పెద్ద ఎత్తులే వేస్తున్నారు. కానీ కళా వెంకట్రావు మాత్రం దీనిని ఖండిస్తున్నారు. బీజేపీ మైండ్ గేమ్ లో భాగంగా తన పేరును తెరపైకి తెచ్చిందంటున్నారు. తాను బతికున్నంత వరకూ టీడీపీ వెంటే ఉంటానని చెబుతున్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# అక్కరకు రాని ఎంపీ



**విజయవాడ, జనవరి 25, (ప్రజాపాలన) :** నిజంగా ఒక పదవి ఎవరికైనా కట్టబెడితే రెండు ప్రయోజనాలను ఆశిస్తారు. ఒకటి పార్టీకి ఆ వ్యక్తి ఏ విధంగా ఉపయోగపడతారని. రెండు రాష్ట్రానికి ప్రయోజనం ఉంటుందని. ఏ రాజకీయ పార్టీ అధినేత అయినా ఈ రెండు విషయాలనే ఆలోచిస్తారు. చంద్రబాబు, జగన్ లు ఇందుకు భిన్నం కాదు. గత ఏడెనిమిది నెలలుగా తాను పదవిని దక్కించుకున్న రాష్ట్రాన్ని ఆయన ఏమాత్రం పట్టించుకోవడం లేదు. కనీసం రాష్ట్రానికి వచ్చిందీ లేదు. ఆయనే వైసీపీ రాజ్యసభ సభ్యుడు పరిమళ్ నత్వాని. పరిమళ్ నత్వాని మన రాష్ట్రానికి సంబంధించిన వ్యక్తి కాదు. ఆయన ఉత్తరాదిలో వ్యాపారవేత్తగా కొందరికి మాత్రమే సుపరిచితం. అపర కుబేరుడు ముఖేష్ అంబానీకి అత్యంత సన్నిహితుడు. ఆయన రాజ్యసభ పదవీకాలం పూర్తి కావడంతో ఆయన కన్ను ఏపీపైన పడింది. నాలుగు స్థానాలు ఖాళీ అవుతుండటంతో ముఖేష్ అంబానీని జగన్ వద్దకు పంపారు. జగన్‌కు ఏ హామీ లభించిందో తెలియదు కానీ పరిమళ్ నత్వానికి రాజ్యసభ పదవి ఇచ్చేశారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే పరిమళ్ నత్వానికి పదవి ఇచ్చినట్లు అప్పట్లో అధికార పార్టీ నేతలు పదే పదే చెప్పారు. కానీ పరిమళ్ నత్వానీకి రాజ్యసభ పదవి ఇవ్వడం వల్ల పార్టీకి ప్రయోజనం చేకూరిందో? లేదో? తెలియదు కాని రాష్ట్రానికి మాత్రం ఏ విధంగా ఆయన ఉపయోగపడలేదు. కనీసం కరోనా సమయంలోనూ ఆయన స్పందించలేదు. రాష్ట్రాన్ని ఆదుకోలేదు. నామినేషన్ వేయడానికి మాత్రమే రాష్ట్రానికి వచ్చారు. ఎన్నికైనట్లు అధికార పత్రాన్ని తీసుకుని వెళ్లారు. ఆ తర్వాత పరిమళ్ నత్వానీ పత్తా లేకుండా పోయారు. ఆయనకు ఎందుకు పదవి ఇచ్చారన్న దానిపై ఇప్పుడు పార్టీలో చర్చ జరుగుతుంది. పరిమళ్ నత్వానీకి వైసీపీ రాజ్యసభ సభ్యత్వం ఇస్తే ఇటు అంబానీ, అటు ఆయన పెద్దయెత్తున ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెడతారని జగన్ ఆశించారంటారు. ఇదే కొందరు వైసీపీ నేతలు కూడా బయటకు చెప్పారు. కానీ ఇప్పటి వరకూ ఏపీలో అలాంటి కార్యక్రమాలు చేపట్టలేదు. దీంతో పరిమళ్ నత్వానీని జగన్ ఎందుకు ఎంపిక చేశారన్న కామెంట్స్ పార్టీనుంచే వినపడుతుండటం విశేషం. ఉపయోగపడని వారికి పదవులు ఇచ్చి లాభమేంటని ప్రశ్నిస్తున్నారు. మొత్తం మీద పరిమళ్ నత్వానీ పత్తా లేకుండా పోవడం చర్చనీయాంశంగా మారింది.

# సాదినేని యామిని రూటెటు..



**విజయవాడ, జనవరి 25, (న్యూస్ పల్స్) :** సాదినేని యామిని. బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన యువనాయకురాలు. ఫైర్ బ్రాండ్‌గా రాజకీయ సంచలనాలకు వేదికగా నిలిచిన ఆమె.. ఇప్పుడు రాజకీయంగా కుదురుకునేందుకు నానా ప్రయాసపడుతున్నారని అంటున్నారు పరిశీలకులు. ఎంత దూకుడుగా రాజకీయాలు చేశారో.. అంతే సైలెంట్‌గా ఇప్పుడు తెరమరుగయ్యారనే వాదన బలంగా వినిపిస్తోంది. టీడీపీ హయాంలో ఆ పార్టీలో ఉన్న సాదినేని యామిని చంద్రబాబు తరఫున పార్టీ తరఫున బలమైన గళం వినిపించారు. టీవీ చర్చల్లోనూ పాల్గొన్నారు. పార్టీలో పెద్ద పెద్ద పదవులు దక్కకపోయినా.. ఆమె పార్టీ తరఫున మాత్రం వాయిస్ వినిపించారు.అయితే పార్టీ తరఫున జరిగిన చర్చల్లో సాదినేని యామిని చేసిన కామెంట్లపై అనేక వివాదాలు వచ్చాయి. అదే సమయంలో ఆమెను వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ.. సోషల్ మీడియాలోనూ కామెంట్లు కురిశాయి. ఆ సమయంలో అండగా ఉంటుందని భావించిన పార్టీ సాదినేని యామినిని ఒంటరిని చేసింది. పైపైకి కేసులు పెట్టినా.. సాదినేనిని మానసికంగా వేదించిన వారిపై మాత్రం అధికారంలో ఉండి కూడా టీడీపీ తరఫున ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీంతో ఒకింత మనస్థాపానికి గురైన సాదినేని యామిని గత ఎన్నికల్లో టీడీపీ ఓటమి తర్వాత.. ఆ పార్టీకి దూరమయ్యారు. అదే సమయంలో బీజేపీ పార్టీలోకి చేరిపోయారు. ఇక, బీజేపీ తరఫున కూడా అంతే దూకుడుగా కామెంట్లు చేశారు.అయితే ఆమె ఆశించిన గుర్తింపు అటు టీడీపీలోను, ఇటు బీజేపీలోను కూడా సాదినేని యామినికి లభించలేదు. పైగా..బీజేపీలో ఉన్న నేపథ్యంలో సోము వీర్రాజు ఆదేశాల మేరకు ఆమె ఏ టీవీ చర్చల్లోనూ పార్టిసిపేట్ చేయడం లేదు. వాస్తవానికి వాయిస్ ఉన్న రాజకీయ మహిళలు చాలా తక్కువ మంది ఉన్నారు. పోనీ.. ఉన్నవారినైనా వాడుకునేవారు కనిపించడం లేదు. దీంతో బీజేపీతోనూ ఆమె అంటీముట్టనట్టే వ్యవహరిస్తున్నారు. పేరుకు పార్టీలో ఉన్నా.. కార్యక్రమాల్లో మాత్రం పాల్గొనడం లేదు. తనే స్వచ్ఛందంగా ఓ సంస్థను పెట్టుకుని దాని తరఫునే తన వాయిస్ వినిపిస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా.. సాదినేని యామిని రాజకీయాలను గమనిస్తున్నవారు.. ఆమెలో మంచి నాయకత్వ లక్షణాలు ఉన్నాయని.. అయితే.. రాజకీయంగా మాత్రం ఆమెను షాడో నేతలు తొక్కేస్తున్నారనే వాదన బలంగా వినిపిస్తోంది. టీడీపీలో ఉండగా.. బీసీ నాయకురాలు పంచుమర్తి అనురాధపై ఇలాంటి విమర్శలు అంతర్గతంగా వినిపించాయి. ఆమె ఎదగలేరు.. ఎవరినీ ఎదగనివ్వరనే కామెంట్లు పంచుమర్తి విషయంలోఅనేక సార్లు తెరమీదికి వచ్చాయి. ఇక, బీజేపీలోనూ సాదినేని యామినిని ఎవరో తొక్కి పెడుతున్నారనే కామెంట్లు వినిపిస్తుండడం గమనార్హం. మరి యామిని రాజకీయాలుపుంజుకుంటాయో లేదో చూడాలి.

# హామీలతో ముంచేస్తున్న స్టాలిన్



**చెన్నై, జనవరి 25, (ప్రజాపాలన) :** తమిళనాడు ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఈసారి ఎన్నికలలో విజయం ఎవరిదన్న దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. అయితే డీఎంకే అధినేత స్టాలిన్ మాత్రం మానసికంగా విజయం తమదేనన్న ధీమాతో ఉన్నారు. తానే తమిళనాడుకు ముఖ్యమంత్రినన్న విశ్వాసం స్టాలిన్ లో అడుగడుగునా కన్పిస్తుంది. రజనీకాంత్ రాజకీయాల్లో రానంటూ ప్రకటన చేయడంతో స్టాలిన్ లో ఉత్సాహం మరింత రెట్టింపయింది. అందుకే ఆయన ప్రచార సభల్లోనూ హుషారుగా కనిపిస్తున్నారు. పదేళ్ల పాటు అధికారానికి దూరంగా ఉన్న డీఎంకేకు ఈ ఎన్నికలు ప్రతిష్టాత్మకం. అందుకే స్టాలిన్ ఈ ఎన్నికల కోసం ఎన్నికల వ్యూహకర్తగా ప్రశాంత్ కిషోర్ ను నియమించుకున్నారు. ప్రశాంత్ కిషోర్ టీం ఇస్తున్న సలహాలను, సూచనలను తూచ తప్పకుండా అమలుపరుస్తున్నారు. ప్రశాంత్ కిషోర్ టీం స్క్రిప్ట్, డైరెక్షన్ లోనే స్టాలిన్ నడుస్తున్నారు. త్వరలో రాష్ట్ర వ్యాప్త పర్యటనకు శ్రీకారం చుట్టబోతున్నారు. మరో వైపు కూటమిలో పార్టీలను సంతృప్తి పర్చే ప్రయత్నం చేస్తున్నారు. ప్రధానంగా స్టాలిన్ కు కూటమిలోని పార్టీలే ఇబ్బందికరంగా మారాయి. ఎక్కువ స్థానాలను ఆశ్రయిస్తుండటంతో వారిని బుజ్జగించే ప్రయత్నాలు చేస్తున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే నామినేటెడ్ పదవుల్లో కూటమిలోని పార్టీకే ప్రాధాన్యత ఇస్తారని ఆయన హామీ ఇస్తున్నట్లు తెలుస్తోంది. స్థానాలను తక్కువగా తీసుకున్న పార్టీలకు తావేం భవిష్యత్ లో ప్రయోజనాలను చేకూరుస్తామన్న విషయాన్ని కూడా స్టాలిన్ చెబుతున్నారు.ఇలా ఉండగా స్టాలిన్ హామీల వర్షం కురిపిస్తున్నారు. తాజాగా ఆయన రైతు రుణమాఫీని ప్రకటించారు. తాను అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి సంతకం రైతు రుణమాఫీ ఫైలుపైనే చేస్తానని స్టాలిన్ ప్రకటించారు. అన్నాడీఎంకే పై అసంతృప్తి ఉండటం, కమల్ హాసన్ పార్టీ పెద్దగా ప్రభావం చూపకపోవడంతో వచ్చే ఎన్నికల్లో విజయం తనదేనన్న ధీమాలో ఉన్నారు. అభ్యర్థుల ఎంపికను కూడా ముందుగానే పూర్తి చేయాలని నిర్ణయించారు. మొత్తం మీద స్టాలిన్ తానే తమిళనాడుకు తదుపరి ముఖ్యమంత్రినని ఫిక్స్ అయిపోయినట్లే కన్పిస్తుంది

# టార్గెట్ తమిళనాడు

**చెన్నై, జనవరి 25, (ప్రజాపాలన) :** తమిళనాడుపై స్పెషల్ ఫోకస్ పెట్టారు రాహుల్ గాంధీ. ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నా.. ఆయన మాత్రం రాష్ట్రాన్ని చుట్టేస్తున్నారు. ఇటీవల జల్లికట్టు చూసేందుకు వచ్చిన రాహుల్.. ఇప్పుడు మూడ్రోజుల పర్యటనకు కోయంబత్తూరుకు చేరుకున్నారు. తమిళ సంస్కృతిని టచ్ చేస్తూనే.. మోదీపై విరుచుకు పడుతున్నారు రాహుల్. ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నా వరుస పర్యటనల వెనుక రాహుల్ లాజిక్ ఎంటన్నదాని పై ఇప్పుడు ఆసక్తికర చర్చ నడుస్తుంది. తమిళనాడులో పొలిటికల్ సీన్ హీటెక్కింది. ముఖ్యంగా ఎన్నికలకు ఇంకా సమయం ఉంది. కానీ అప్పుడే ప్రచార హోరు మొదలు పెడుతున్నాయి ప్రధాన పార్టీలు. అధికార పార్టీ అన్నాడీఎమ్‌కే ఇప్పటికే ప్రభుత్వ కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్తోంది. అయితే కాంగ్రెస్ పార్టీ తమిళనాడు మీద ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది. ఆ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీ తరుచుగా తమిళనాడు వస్తున్నారు. ర్యాలీలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా తమిళ జనం, భాష, సంస్కృతిపై ప్రశంసలు గుప్పిస్తూ ప్రసంగాలు చేస్తున్నారు రాహుల్ గాంధీ.రాహుల్ గాంధీ తమిళనాడులో మూడు రోజుల పాటు పర్యటించనున్నారు. కోయంబత్తూరులో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించారు. మోడీకి తమిళ సంస్కృతి, భాష, జనం మీద ఏ మాత్రం గౌరవం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ భిన్న మతాలను, భాషలను, పౌరులను గౌరవిస్తుందని చెప్పారు రాహుల్ గాంధీ. కోయంబత్తూరులోని చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రతినిధులతో రాహుల్ సమావేశమయ్యారు. జీఎస్టీతో ఎమ్ఎస్ఎమ్ఈలు తీవ్రంగా దెబ్బతిన్నాయని చెప్పారు. యూపీఏ అధికారంలోకి వస్తే జీఎస్టీలో మార్పులు, చేర్పులు తీసుకొస్తామని చెప్పారు. అయితే రాహుల్ టూర్ సాగుతుండగానే కోయంబత్తూరులో సీఎం పళనిస్వామి కూడా భారీ ర్యాలీ తీశారు.

# టీటీడీకి కొత్త ఛైర్మన్..?



**తిరుపతి, జనవరి 25, (ప్రజాపాలన) :** తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ గా వైవీ సుబ్బారెడ్డిని ఆ పదవి నుంచి జగన్ తప్పిస్తారా? లేదా? ఇదే ఇప్పుడు పార్టీలో ప్రధానంగా చర్చనీయాంశంగా మారింది. టీటీడీ ఛైర్మన్ పదవీకాలం పూర్తి కావస్తుండటంతో తర్వాత ఛైర్మన్ ఎవరు అన్నది ఆసక్తికరంగా మారింది. టీటీడీ ఛైర్మన్ గా వైవీ సుబ్బారెడ్డి 2019 జూన్ 22 న బాధ్యతలను చేపట్టారు. ఆయన పదవీ కాలం ఈ ఏడాది జూన్ తో ముగియనుంది. అంటే మరో ఐదు నెలలు మాత్రమే గడువు ఉంది. గతంలో టీటీడీ ఛైర్మన్ పదవి ఏడాదికాలం మాత్రమే ఉండేది. కానీ చంద్రబాబు హయాంలో దానిని ఏడాదినుంచి రెండేళ్లకు పెంచారు. 2021 వైవీ సుబ్బారెడ్డి పదవీ కాలం పూర్తి కానుండటంతో జగన్ ఆయనను మరోసారి కంటిన్యూ చేస్తారా? లేదా మరొకరికి పదవిని కట్టబెడతారా? అన్నది ఆసక్తికరంగా మారింది. జమిలి ఎన్నికలు వస్తుండటంతో వైవీ సుబ్బారెడ్డి సేవలను పార్టీకి జగన్ ఉపయోగించుకోవాలని భావిస్తున్నారన్న టాక్ వినిపిస్తుంది. ఇప్పటికే తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల బాధ్యతలను వైవీ సుబ్బారెడ్డి చూస్తున్నారు. ఒకవేళ జమిలి ఎన్నికలు వస్తే పార్టీ పరంగా వైవీ సుబ్బారెడ్డి సేవలు అవసరమని జగన్ భావిస్తున్నారు. అలా అయితే ఆయనను తప్పించి వేరే వారికి టీటీడీ ఛైర్మన్ పదవిని ఇచ్చే ఛాన్స్ ఉంటుంది. టీటీడీ ఛై?ర్మన్ పదవి కోసం అనేకమంది ఆసక్తితో ఎదురు చూస్తున్నారు. త్వరలోనే మంత్రి వర్గ విస్తరణ ఉండటంతో మంత్రి పదవి దక్కని ఎమ్మెల్యేలకు టీటీడీ ఛైర్మన్ పదవిని జగన్ ఇస్తారని కూడా పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అలా కాకుండా వైవీ సుబ్బారెడ్డినే జగన్ కంటిన్యూ చేసే అవకాశాలు కూడా ఉన్నాయంటున్నారు. ఇటీవల కాలంలో హిందూ ఆలయాలపై దాడులు జరుగుతుండటంతో టీటీడీ వంటి అతి పెద్ద సంస్థను వేరే వారికి జగన్ కట్టబెట్టరని కూడా అభిప్రాయం వ్యక్తమవుతుంది. అయితే వైవీ సుబ్బారెడ్డి పదవీకాలం ముగుస్తుండటంతో ఇప్పటి నుంచే కొందరు ఛైర్మన్ పదవి కోసం ప్రయత్నాలు ప్రారంభించారంటున్నారు. చూడాలి మరి వైవీ విషయంలో జగన్ ఎలాంటి స్టెప్ తీసుకుంటారో?

# రాజమండ్రికి పెరుగుతున్న ఎయిర్ ట్రాఫిక్

**రాజమండ్రి, జనవరి 25, (ప్రజాపాలన) :** ఇటు కృష్ణాజిల్లా గన్నవరం, అటు విశాఖకు మధ్యలో ఉన్న రాజమహేంద్రవరం ఎయిర్‌పోర్టులో ఎయిర్ ట్రాఫిక్ శరవేగంగా విస్తరిస్తోంది. అంతర్జాతీయ సర్వీసులతో హై ఎయిర్‌వేగా అభివృద్ధి చెందుతోంది. రాజమహేంద్రవరం ఎయిర్ పోర్టుకు గన్నవరమైనా, విశాఖ అయినా 200 కిలోమీటర్ల దూరం వల్ల రాజమహేంద్రవరం కేంద్రంగా ప్రాధాన్యత పెరిగింది. ఉత్తరాంధ్ర ప్రజలతో పాటు ఉభయగోదావరి జిల్లాల్లో సుమారు కోటి మందికి పైగా విమానసేవలు ఉపయోగకరంగా వున్నాయి. రాజమహేంద్రవరం ఎయిర్‌పోర్టులో ఎయిర్ ట్రాఫిక్ రోజురోజుకీ పెరుగుతోంది. ఈ కారణంగా మరిన్ని సర్వీసులను పెంచేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో గతేడాది మొదటగా మార్చి 29 నుంచి రాజమహేంద్రవరం నుంచి తిరుపతికి కొత్త సర్వీసు ప్రారంభం కానుంది. ఇండిగో ఎయిర్‌లైన్స్ విమానం ఈ సర్వీసు ఏర్పాటు చేస్తోంది. ప్రస్తుతం రాజమహేంద్రవరం ఎయిర్ పోర్టులో 26 విమాన సర్వీసులు వున్నాయి. రాజమహేంద్రవరం హైదరాబాద్, రాజమహేంద్రవరం చెన్నై, రాజమహేంద్రవరం బెంగుళూరు, రాజమహేంద్రవరం విశాఖ సర్వీసులు తిరుగుతున్నాయి. ఉడాన్ పథకం కింద కొన్ని కొత్త విమాన సర్వీసులు రానున్నాయి. ఈ పథకం కింద రాజమహేంద్రవరం -షిర్డీ, రాజమహేంద్రవరం నుంచి గోవా, రాజమహేంద్రవరం ముంబై, రాజమహేంద్రవరం విజయవాడ సర్వీసులను త్వరలో ప్రాంతీయ విమాన సర్వీసులు రానున్నాయి. దీనికితోడు ఎయిర్‌బస్-320



ఎయిర్‌లైన్స్ సంస్థ కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ కోసం ప్రయత్నిస్తోంది. ఈ సబ్సిడీలకు ఆమోదం లభిస్తే రాజమహేంద్రవరం న్యూఢిల్లీ వయా హైదరాబాద్, రాజమహేంద్ర వరం ముంబై వయా హైదరాబాద్, రాజమహేంద్రవరం భువనేశ్వర్ వయా కోల్‌కత్తా ఎయిర్‌బస్ 320 ఎయిర్‌లైన్స్ సర్వీసులు ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా వుంది. ఓఎన్జీసీ, గెయిల్ కార్యకలాపాలు విస్తరించడం, ఉత్తరాంధ్ర నుంచి విశాఖ రద్దీగా వుంటే అతి సమీపంలో 200 కిలోమీటర్ల దూరంలో వున్న రాజమహేంద్రవరం విమానాశ్రయం కేంద్రంగా వుండటంతో విస్తృతంగా ట్రాఫిక్ అభివృద్ధి చెందుతోంది. పోర్టు అనుబంధ కార్గో, పీసీపీఐఆర్, కోస్టల్ కారిడార్, రిఫైనరీలు, ఎస్ఈజెడ్‌ల పారిశ్రామిక అభివృద్ధికి ఈ విమానాశ్రయం చాలా కీలకంగా మారనుంది. విశాఖకు ప్రత్యామ్నాయంగా రాజమహేంద్రవరం ఎయిర్ పోర్టు విస్తరిస్తోంది. రద్దీని దృష్టిలో పెట్టుకుని రాజమహేంద్రవరం ఎయిర్‌పోర్టులో దిగి ఇటు విశాఖకు, ఇటు గన్నవరం వెళ్లేందుకు కూడ ఈ ఎయిర్‌పోర్టును కేంద్రంగా మారింది. రాజమహేంద్రవరం ఎయిర్‌పోర్టులో త్వరలో కార్గో కూడ సర్వీసులు కూడ మొదలు కానున్నాయి. పాత టెర్మినల్‌ను కార్గొకు వినియోగించుకునేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఫ్లోరీ కల్చర్ విస్తరణకు, ఈ ప్రాంత వ్యవసాయ ఉత్పత్తులకు అనువుగా సమీపంలో కోల్డ్ స్టోరేజీలతో ఎయిర్‌పోర్టు కార్గోపరంగా విస్తరిస్తోంది. కడియం పూలు, నర్సరీ ఉత్పత్తులకు ఉపయోగకరంగా కార్గో విస్తరిస్తోంది. ఏదేమైనప్పటికీ కొత్త సంవత్సరంలో తిరుపతి సర్వీసుతో కొత్త విమాన సర్వీసులు మొదలు కానున్నాయి.

# ఆళ్ల మౌనం... దేని కోసం


**గుంటూరు, జనవరి 25, (ప్రజాపాలన) :** కొద్దిరోజులుగా ఆళ్ల రామకృష్ణారెడ్డి వార్తలకు, వివాదాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. రాజధాని అమరావతికి దగ్గర లో ఉండే ఆళ్ల రామకృష్ణారెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాతే సైలెంట్ అయ్యారు. కరకట్ట మీద కూర్చివేతల సమయంలో ఒకింత దూకుడు ప్రదర్శించిన ఆళ్ల రామకృష్ణారెడ్డి ఆ తర్వాత నుంచి మౌనంగానే ఉంటూ వస్తున్నారు. రాష్ట్రంలో రాజకీయంగా అనేక పరిణామాలు చోటు చేసుకుంటున్నా ఆయన మాత్రం స్పందించడం లేదు. వైసీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆళ్ల రామకృష్ణారెడ్డి నిత్యం వార్తల్లో ఉండేవారు. ముఖ్యంగా అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబుకు కంటిమీద కునుకు లేకుండా చేశారు. ప్రతి అంశంలోనూ న్యాయస్థానాన్ని ఆశ్రయించి అప్పటి అధికార పార్టీని ఇబ్బందుల్లో పడేసేవారు. కోర్టు పక్షిగా ఆళ్ల రామకృష్ణారెడ్డి పేరు తెచ్చుకున్నారు. ప్రధానంగా రాజధాని అమరావతి రైతుల విషయంలోనూ, సదావర్తి భూముల విషయంలో ఆయన అప్పటి ప్రభుత్వానికి కంట్లో నలుసుగా తయారయ్యారు. ఇప్పుడు కూడా మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఏర్పాటు పై ఆళ్ల రామకృష్ణారెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అలాంటి ఆళ్ల రామకృష్ణారెడ్డి గత కొద్ది నెలలుగా మౌనంగా ఉంటున్నారు. దీనికి కారణం త్వరలో జరిగే మంత్రివర్గ విస్తరణే అని అంటున్నారు. లేనిపోని వివాదాలు తెచ్చుకోకుండా ఉండటం మేలని భావించారు. ఆయన అనుచరులకు కూడా ఇలాంటి ఆదేశాలే జారీ చేశారు. విపక్షానికి ఎలాంటి అవకాశాలు ఇవ్వకూడదని ఆళ్ల రామకృష్ణారెడ్డి గట్టిగా చెప్పినట్లు తెలిసింది. మరి కొద్దినెలల్లో వైఎస్ జగన్ మంత్రి వర్గ విస్తరణను చేపట్టనున్నారు. ఈసారి ఖచ్చితంగా తనకు మంత్రిపదవి దక్కుతుందని ఆళ్ల రామకృష్ణారెడ్డి భావిస్తున్నారు. ఎలాంటి నామినేటెడ్ పదవులను ఆయన కోరుకోవడం లేదు. గుంటూరు జిల్లాలో ఇప్పుడు ఒక్కరే మంత్రిగా ఉన్నారు. డిప్యూటీ స్పీకర్



గా కోన రఘుపతి ఉన్నారు. ఈ నేపథ్యంలో విస్తరణలో ఇద్దరికి చోటు దక్కే అవకాశముంది. అందుకే ఆళ్ల రామకృష్ణారెడ్డి వివాదాలకు దూరంగా ఉంటూ హైలెట్ కాకూడదన్న కారణంగానే మౌనంగా ఉంటున్నారని ఆయన సన్నిహితులు చెబుతున్నారు.

# గల్లా జయదేవ్ యాక్టివ్ అవుతున్నారా

**గుంటూరు, జనవరి 25, (ప్రజాపాలన) :** రాజకీయాల్లో గెలుపోటములు సహజం. ఓటమి పాలయినా తర్వాత గెలుపు కోసం నిరంతరం ప్రయత్నించాలి. అలాగే గెలిచిన వాళ్లు సయితం రెండోసారి నిలదొక్కుకునే ప్రయత్నం చేయాలి. అయితే తెలుగుదేశం పార్టీలో ఈ రెండు కన్పించడం లేదు. గెలిచిన వాళ్లే అడ్రస్ లేకుండా పోయారు. ఇక గత ఎన్నికల్లో ఓటమి పాలయిన వాళ్ల పరిస్థితి చెప్పనవసరం లేదు. గత అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ నుంచి 23 మంది ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎంపీలు విజయం సాధించారు. వారిలో యాక్టివ్ గా ఉన్నది కేవలం కొద్ది మంది మాత్రమే. టీడీపీ అధినేత చంద్రబాబు ఎన్ని హితబోధలు చేస్తున్నా వారిలో మార్పు రావడం లేదు. గుంటూరు పార్లమెంటు సభ్యుడు గల్లా జయదేవ్ గత కొద్ది నెలలుగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. గుంటూరు నియోజకవర్గానికి కూడా దూరంగా ఉంటున్నారు. పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న సమయంలో తప్పించి గల్లా జయదేవ్ మరే సమయంలో కన్పించరన్న




విమర్శలున్నాయి. గల్లా జయదేవ్ చిత్తూరు జిల్లా వాసి అయినా గుంటూరు ప్రజలు రెండు సార్లు విజయాన్ని అందించారు. అయితే ఆయన రెండోసారి గెలిచినప్పటి నుంచి ప్రజలకు అందుబాటులో లేకుండా పోయారు. పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసి బాధ్యతలను పీఏకు అప్పగించి వెళ్లారన్న విమర్శలు విన్పిస్తున్నాయి. ఇక రాజకీయంగా ఆంధ్రప్రదేశ్ హాట్ హాట్ గా ఉన్నప్పటికీ గల్లా జయదేవ్ మాత్రం కన్పించడం లేదు. ముఖ్యమైన పార్టీ కార్యక్రమాలకు కూడా గల్లా జయదేవ్ దుమ్మా కొట్టడం పార్టీలోనే చర్చనీయాంశమైంది. గల్లా జయదేవ్ కుటుంబానికి చెందిన కంపెనీ భూమిని ప్రభుత్వం వెనక్కు తీసుకున్నప్పటి నుంచి ఆయన యాక్టివిటీ తగ్గిందంటున్నారు. న్యాయస్థానాన్ని ఆశ్రయించి దీనిపై స్టే తెచ్చుకున్నా, ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలకు గల్లా జయదేవ్ అప్పటి నుంచే దూరంగా ఉంటు న్నారన్న టాక్ నడుస్తుంది. అయితే గల్లా జయదేవ్ విదేశాల్లో ఉన్నారని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు జరుగుతుండటంతో గల్లా జయదేవ్ మళ్లీ వస్తారని గుంటూరు పార్లమెంటు నియోజకవర్గ ప్రజలు ఆశతో ఉన్నారు.

# నాని మరో చింతమనేని అవుతారా!



**విజయవాడ, జనవరి 25, (ప్రజాపాలన) :** రాజకీయాల్లో మాస్ లీడర్‌గా, స్టేట్ లీడర్‌గా ఎదగాలంటే దూకుడు ఉండాలి.. ఈ విషయాన్ని ఎవ్వరూ కాదనరు. అయితే మితిమీరిన దూకుడు, మనం వాడే భాషను కూడా ప్రజలు ఎప్పుడూ ఓ కంట గమనిస్తూ ఉంటారు. అధికారం వచ్చే వరకు ఒకలా అధికారం వచ్చాక మరోలా వ్యవహరించే వారిని ప్రజలు పాతాళంలోకి తొక్కేస్తారు. ఈ విషయంలో ఎవ్వరూ మినహాయింపు కాదు. తెలుగు రాజకీయ చరిత్రను మార్చిన ఎన్టీఆర్ కావొచ్చు.. దేశాన్ని గడగడలాడించిన ఇందిరా గాంధీ కావొచ్చు? వీళ్లే ఎన్నికల్లో ఓడిపోయారు. ఇక ఇప్పుడు ఏపీ మంత్రి కొడాలి నాని సైతం మితిమీరిన అధికార అహంకారంతో దుందుడుకుగా ముందుకు వెళుతోన్న పరిస్థితే కనిపిస్తోంది. కొడాలి నాని వైసీపీలోకి వచ్చినప్పటి నుంచి చంద్రబాబును తిట్టడమే పనిగా పెట్టుకున్నారు. గత ఎన్నికల్లో మంత్రి అయ్యాక టీడీపీ, చంద్రబాబు, లోకేష్‌తో పాటు ఏ టీడీపీ నేతను అయినా కొడాలి నాని తన నోటికి ఇష్టం వచ్చినట్టు బూతులు తిడుతూనే ఉన్నారు. చివరకు హద్దులు మీరిపోయిన నాని పూర్తిగా విచక్షణ కోల్పోతున్న పరిస్థితి. ఇక కొడాలి నానిని సామాజిక వర్గం పరంగా కూడా సీఎం జగన్‌తో పాటు వైసీపీ కీలక నేతలు ఎంటర్టైన్ చేస్తోన్న పరిస్థితి. వైసీపీ ప్రభుత్వం కమ్మలను టార్గెట్ చేస్తోందన్న విమర్శలు ఎక్కువే. ఈ క్రమంలోనే ఆ వర్గ ప్రతినిధిగా నానిని పదే పదే రంగంలోకి దింపుతూ అవసరం ఉన్నప్పుడల్లా వాడుకుంటోన్న పరిస్థితి. జగన్, వైసీపీ వాళ్ల ట్రాప్‌లో కొడాలి నాని పూర్తిగా పడిపోయిన పరిస్థితే ఉంది. సేమ్ దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఏ రీతిలో అధికారం ఉన్నప్పుడు అహంకారంతో వ్యవహరించి గత ఎన్నికల్లో బొక్క బోర్లా పడ్డారో ఇప్పుడు కొడాలి నాని కూడా అదే పంథాలో ముందుకు వెళుతున్నారు. మంత్రి పదవి వచ్చాక కూడా కొడాలి నాని సైలెంట్ అయిన సందర్భాలు? చివరకు ఆయన శాఖపై సమీక్షలు చేయని సందర్భాలు ఉన్నాయి. కొన్నాళ్లు కొడాలి నాని శాఖపై సమీక్షలు పేర్ని నాని నిర్వహించారు కూడా..! దీనిని బట్టే నానిని ఎలాంటి విలువ ఉందో అర్థమవుతోందనే వాళ్లు కూడా ఉన్నారు. జగన్‌కు ఈ కమ్మ కొడాలి నాని కాకపోతే మరో అబ్బయ్య చౌదరో.. మరో వసంత కృష్ణ ప్రసాద్‌ను తెచ్చుకుని కేబినెట్లో పెట్టుకుంటాడు. అంత మాత్రానా జగన్ ప్రాపకం కోసమో.. తన మంత్రి పదవి ఐదేళ్లు కాపాడుకునేందుకో మరీ విలువలు మరచిన రాజకీయాలు చేయాలా ? గుడివాడలో అనేక సమీకరణలు కొడాలి నాని వరుస విజయాలకు కారణమయ్యాయి. ఇక్కడ నుంచి గొప్ప రాజనీతిజ్ఞుడిగా పేరున్న వేముల కూర్మయ్య, ఎన్టీఆర్, రావి ఫ్యామిలీ విజయం సాధించినా వీరు ఎప్పుడూ ఇంత చెత్త రాజకీయాలు చేయలేదన్న విమర్శలూ తీవ్రంగా వస్తున్నాయి. కొడాలి నానిని తమ రాజకీయ అవసరాల కోసం వైసీపీ అధిష్టాన పెద్దలు చక్కగా వాడుకుంటున్నారని, ఈ ఎంకరేజ్‌మెంట్‌తో నాని రెచ్చిపోతున్నా ఆయనపై రాష్ట్ర వ్యాప్తంగా వ్యతిరేకత వస్తోంది. నాడు చింతమనేని ప్రభాకర్ ఎఫెక్ట్ కేవలం దెందులూరుకే పరిమితం కాదు.. రాష్ట్రంలో చాలా మంది సామాన్య ప్రజల్లోనూ ఆలోచనకు కారణమైంది. ఇప్పుడు కొడాలి నాని విషయంలోనూ అదే జరుగుతోంది. ప్రభాకర్ పదవి, అధికారం ఉన్నన్ని రోజులు మామూలుగా ఎగరలేదు. ఒక్క ఓటమితో టపా కట్టేసి సైలెంట్ అయిపోయారు. రేపు గుడివాడలో కొడాలి నాని ఒక్కసారి ఓడితే టీడీపీ వాళ్లే కాదు? చివరకు సొంత పార్టీ వాళ్లు కూడా కొడాలి నానిని తొక్కేసేందుకు రెడీగా ఉన్న మాట వాస్తవం. ఆ ఒక్క ఓటమి అంతరమే ఇప్పుడు నాని పేట్రేగిపోయేందుకు అడ్డుగోడగా నిలిచింది.

# ఎన్టీపీసీలోకి ఆర్టీపీసీ విలీనం



**కడప, జనవరి 25, (ప్రజాపాలన) :** రాయలసీమ ఉద్యమంతో సాధించుకున్న రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టుని నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ లో విలీనం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంతా సిద్ధం చేసింది. గతంలో చంద్రబాబునాయుడు హయాంలో ఆర్టీపీపీలో ఉద్దేశ్యపూర్వకంగా ఉత్పత్తిని తగ్గించి నష్టాలు చూపిస్తూ ప్రైవేట్ కంపెనీలకు అమ్మజూపారు. ఆ ప్రయత్నం సఫలం కాకముందే , చంద్రబాబు అధికారం కోల్పోయి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి జిల్లావాసి వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన హయాంలో ఆర్టీపీపీ కొత్త యూనిట్ల స్థాపనతో ఒక వెలుగు వెలిగింది. ఆ తర్వాత ఇప్పుడు మళ్లీ ఆర్టీపీపీని ఎన్టీపీసీకి అప్పగించేందుకు రంగం సిద్ధమైంది. ఏపీ జెన్కో ఆధ్వర్యంలో నిర్మాణం చేపట్టిన కడప జిల్లా ఎర్రగుంట్ల మండలంలో నడుస్తున్న రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టు నష్టాల ఊబిలో ఉందని అధికారుల నివేదికలు తేల్చాయి. ఎర్రగుంట్ల ప్రాంతంలో బొగ్గు ద్వారా విద్యుత్ ఉత్పత్తిచేసే కేంద్రంగా రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టు ప్రస్తుతం రూ. 7వేల కోట్లు పైబడి అప్పులతో కొట్టుమిట్టాడుతోందని ఏపీ జెన్కో అధికారులు లెక్కతేల్చారు. ఆర్టీపీపీ నష్టాలతో నడుస్తుండటంతో ఎన్టీపీసీలో విలీనం చేయబోతున్నారని వార్తలు వెలువడ్డాయి. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేసి జీవో విడుదల చేయడమే తరువాయి. ఆర్టీపీపీని ఎన్టీపీసీలో విలీనం చేయరాదని కార్మికులు, ఉద్యోగులు గత 20 రోజులుగా నిరసనలు, ర్యాలీలు, ధర్నా చేస్తున్నారు. గతనెల జమ్మలమడుగులో ఉక్కుపరిశ్రమ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసేందుకు వచ్చిన ముఖ్యమంత్రిని కలిసి ఆర్టీపీపీని ఎన్టీపీసీలోకి విలీనం చేయవద్దని కార్మికులు, ఉద్యోగులు విజ్ఞప్తి చేసేందుకు జిల్లా కలెక్టర్ అనుమతి తీసుకున్నప్పటికీ వీలు కాలేదు. అక్కడ పనిచేస్తున్న ఉద్యోగులు తిరిగి నేరుగా విజయవాడలో ముఖ్యమంత్రిని కలిసి తమకు ఉద్యోగభద్రత కల్పించాలని, థర్మల్ పవర్ ప్రాజెక్టును ఎన్టీపీసీలోకి విలీనం చేయవద్దని విజ్ఞప్తి చేశారు. అయితే ముఖ్యమంత్రి నుంచి కార్మికులు, ఉద్యోగులకు ఎలాంటి స్పష్టమైన హామీ లభించలేదు. ఎన్టీపీసీ గోబ్యాక్, డౌన్‌డౌన్ అంటూ ఉద్యోగులు, కార్మికులు గత 20 రోజులుగా చేస్తున్న ఆందోళనలు ఇప్పుడు అరణ్య రోదనగానే మారాయి. పూడ్చుకోలేని నష్టాలలో ఉన్నందున నష్టనివారణ చర్యలు తప్ప వేరే మార్గం లేదని ప్రభుత్వం భావించి ఎన్టీపీసీలో విలీనం చేయడానికి ప్రణాళికలను సిద్ధం చేసింది. విధివిధానాలు ఖరారుచేస్తూ జీవో వెలువరించడ మే ఆలస్యమని జెన్కో అధికారులు అంటున్నారు. రాష్ట్రంలో ఉన్న థర్మల్ పవర్ ప్రాజెక్టుల్లో 4 వేల కోట్ల రూపాయలు బకాయిలుంటే ఒక్క ఆర్టీపీపీని మాత్రమే ఎన్టీపీసీలోకి ఎందుకు బదలాయిస్తున్నారనే ప్రశ్న ఇక్కడ ఉత్పన్నమవుతోంది.

కార్మికులు, ఉద్యోగులు దీన్నే ప్రశ్నిస్తున్నారు. రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టు రాష్ట్ర సంస్థ అయినందున రాష్ట్ర, జిల్లాస్థాయి రిక్రూట్‌మెంట్ ద్వారా అనేకమంది కార్మికులుగా, ఉద్యోగులుగా పని చేస్తున్నారు. ఎన్టీపీసీ జాతీయ సంస్థ కావడంతో ఆ నిబంధనల ప్రకారం తమ ఉద్యోగాలు ఉండవేమోననే భయం కార్మికులను వెంటాడుతోంది. జాతీయస్థాయిలో నోటిఫికేషన్ ద్వారా రాతపరీక్ష రాసి ఆర్టీపీపీలో ఉద్యోగాలు పొందిన వారికి మాత్రం ఎలాంటి ఇబ్బంది వుండకపోవచ్చు. ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు బేసిక్ కింద పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ఎన్టీపీసీలోకి విలీనం చేస్తే అనేకమందిని, ఇతర రాష్ట్రాల్లోని ఎన్‌టీపీసీ ప్రాజెక్టులకు బదిలీ చేస్తారనే భయం కూడా ఉద్యోగులను వెంటాడుతోంది. ఆర్టీపీపీ 1650 మెగావాట్ల సామర్థ్యం కలిగి వుంది. పూర్తిస్థాయిలో నడవాలంటే ఆర్టీపీపీకి రోజుకు 22 వేల మెట్రిక్ టన్నుల బొగ్గు, 40 క్యూసెక్కుల నీరు అవసరం. ఇక్కడ బొగ్గు ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయాలంటే కొన్ని వందల కిలోమీటర్ల దూరం నుంచి రైల్వే వ్యాగన్ల ద్వారా ఎర్రగుంట్ల సమీపంలోని ఆర్టీపీపీకి దిగుమతి చేసుకోవాల్సివుంది. బొగ్గు రవాణా, కొనుగోలు ధరలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. దీంతో విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు అవుతున్న బొగ్గు ఖర్చు ఆర్టీపీపీని నష్టాలలోకి తోస్తోందని అధికారులు అంటున్నారు. యూనిట్ ఉత్పత్తిర రూ. 6.50 పడుతోందని అధికారులు అంటున్నారు. అధికారపార్టీ నేతలు కూడా అదే చెబుతున్నారు. కార్మికులు, ఉద్యోగులకు వేతనాలు చెల్లించేందుకు కూడా ఇబ్బందిగా ఉందని ఏపీ జెన్కో అధికారులు పేర్కొంటున్నారు. ఆదాయం కంటే నష్టమే ఎక్కువగా వాటిల్లడంతో ఆర్టీపీపీని ఎన్టీపీసీలోకి బదాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అయితే, ఎన్‌టీపీసీలో పూర్తిగా విలీనం చేయాలా లేక 50 శాతం వాటా ఇవ్వాలా అనే ఆలోచనలో చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తోంది.



# ఎంటరైన 'ఏకే' రైఫిల్స్.. సెట్స్ లోకి పవన్ – రానా!



టాలీవుడ్ లో మోస్ట్ క్రేజీ ప్రాజెక్ట్ లలో ఒకటి 'అయ్యప్పనుమ్ కోషియం' రీమేక్. పవర్ స్టార్ పవన్ కల్యాణ్ భళ్లాల దేవ రానా కాంబోలో వస్తున్న ఈ మూవీపై ఇప్పటికే హై ఎక్స్ పెక్టేషన్స్ ఉన్నాయి. ఆ మధ్య లాంఛనంగా ప్రారంభమైన ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్.. ఇటీవల మొదలైంది. ఈ చిత్రంలో బిజు మీనన్ పోషించిన పోలీస్ ఆఫీసర్ పాత్రలో పవన్ కనిపించనున్నారు. మరో హీరో పృథ్వీరాజ్ క్యారెక్టర్ లో ప్రతినాయక పాత్ర పోషించనున్నాడు రానా. ఇంకా టైటిల్ ఖరారు చేయని ఈ చిత్రం షూట్ కోసం హైదరాబాద్ శివార్లలోని ఓ అల్యూమినియం ఫ్యాక్టరీలో భారీ సెట్ నిర్మించారు. ఈ సెట్ లోకి పవర్స్టార్ పవన్ కళ్యాణ్ 'బాహుబలి' స్టార్ రానా దగ్గుబాటి ఈరోజు అడుగు పెట్టారు. దీంతో సెట్ లో సందడి వాతావరణం నెలకొంది. పవన్–రానా ఎంట్రీ గురించి సితార వంశీ సోషల్ మీడియాలో వెల్లడించారు. 'పవర్ స్టార్మ్ ఈ రోజు ప్రారంభమవుతుంది.. స్టే ట్యూన్డ్' అంటూ రాసుకొచ్చారు. ఈ మూవీలో పవర్ స్టార్ సరసన సాయి పల్లవి.. రానాకు జోడీగా ఐశ్వర్య రాజేష్ నటించబోతున్నారు. దాదాపు 25 రోజుల పాటు కొనసాగే ఈ షెడ్యూల్లో కీలకమైన సన్నివేశాలను చిత్రీకరిస్తారని సమాచారం. ఈ ప్రెస్టీజియస్ ప్రాజెక్టును ప్రకటించినప్పటి నుంచే అభిమానుల్లో అంచనాలు పెరిగిపోయాయి. అయితే.. పవన్ తో నటించే మరో స్టార్ ఎవరనే విషయం క్లారిటీ రావడానికి కాస్త సమయం పట్టింది. చివరకు రానా ఫైనల్ కావడంతో.. ఒక్కసారిగా హైప్ క్రియేట్ అయ్యింది. ఈ క్రేజీ మల్టీ స్టారర్ కు.. యంగ్ డైరెక్టర్ సాగర్ కె చంద్ర దర్శకత్వం వహిస్తున్నారు. అయితే.. మాటలు స్క్రీన్ ప్లే రైటింగ్ బాధ్యతను మాత్రం మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ తీసుకున్నారు. సీతారా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ సూర్యదేవర నాగ వంశీ నిర్మిస్తున్న ఈ చిత్రానికి తమన్ మ్యూజిక్ అందిస్తున్నారు.

# ఆల్రెడీ పెళ్లయినవాడితో ఆ దాగుడుమూతలేంటి రాశీ?




అందాల రాశీ ఖన్నా.. తెలుగు సినిమాల్లో నటిస్తూ హైదరాబాద్ లో స్థిరపడిన సంగతి తెలిసినదే. అయితే ఇటీవల తన కెరీర్ ఇక్కడ ఆశించినంత రేంజులో లేదు. ఆ క్రమంలోనే అటు తమిళం .. హిందీలోనూ ఛాన్సులొస్తే అంగీకరిస్తోంది. అడపాదడపా సినిమా ఆఫర్లు ఉన్నా.. వెబ్ సిరీస్ అవకాశాల్ని వదులుకోవడం లేదు. బాలీవుడ్ లో షాహిద్ కపూర్ సరసన రాశీ ఖన్నా ఓ వెబ్ సిరీస్ లో నాయికగా నటిస్తోంది. దీంతో బాలీవుడ్కి బౌన్స్ బ్యాక్ అవుతోందా? అంటూ అభిమానుల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది. నిజానికి మద్రాస్ కేఫ్ అనే చిత్రంతో బాలీవుడ్ ఆరంగేట్రం చేసిన రాశీ ఆ తర్వాత అవసరాల– శౌర్యల పిలుపు మేరకు టాలీవుడ్ లో అడుగుపెట్టింది. ఇక్కడ పెద్ద స్టార్ గా ఎదిగింది. ఇప్పుడు మళ్లీ హిందీ పరిశ్రమలో ది ఫ్యామిలీ మ్యాన్ సృష్టికర్తలు రాజ్ అండ్ డికె దర్శకత్వంలోని ఒరిజినల్ సిరీస్ కి సంతకం చేసింది. ఇందులో బాలీవుడ్ హీరో షాహిద్ కపూర్ కూడా ప్రధాన పాత్రలో నటి స్తున్నారు. షాహిద్ తో కలిసి ప్రస్తుతం షూటింగ్ లో పాల్గొంటున్న రాశీ ఇదిగో ఇలా సెల్ఫీని షేర్ చేసింది. ఆ సెల్ఫీలో రాశీ వెనకగా షాహి ద్ హైడ్ అండ్ సీక్ ఆడుతున్నాడు. ఎందుకలా దాక్కుంటున్నావ్ షాహి ద్? ఐ యామ్ సో ఇంటిమి డేటిం గ్.. అంటూ రాశీ ఖన్నా ఈ రేర్ ఫో టోని షేర్ చేసింది. అయినా ఆల్రెడీ పెళ్లయిన షాహిద్ ఇలా హైడ్ గేమ్స్ ఆడడం సరికాదేమో రాశీ? అంటూ ఈ ఫోటోకి ఫన్నీ కామెంట్లు పెడుతు న్నారు అభిమానులు. రాశి ప్రస్తుతం తమిళంలో పలు ప్రాజెక్టు లతో బిజీగా ఉంది. తమిళ హీరో విజయ్ సేతుపతి తోనూ నటించే అవకాశం దక్కించుకుంది.

# అషు నా నెంబర్ బ్లాక్ చేస్తుంది: రాహుల్



తెలుగు బిగ్ బాస్ సీజన్ 3 కంటెస్టెంట్స్ అయిన రాహుల్ సిప్లిగంజ్ మరియు అషురెడ్డిల విషయం ఈమధ్య కాలంలో తెగ ట్రెండ్డింగ్ గా ఉంది. వీరిద్దరు పదే పదే సోషల్ మీడియాలో ఫొటోలు షేర్ చేయడంతో పాటు ఇద్దరు కూడా ఎక్కువగా బయటకు వెళ్లడం చాలా క్లోజ్ గా మూవ్ అవ్వడం చేస్తున్నారు. దాంతో ఇద్దరి మధ్య వ్యవహారం ఏదో నడుస్తుందని అంతా భావిస్తున్నారు. అందుకే నెటిజన్స్ వీరిపై ఒక కన్నేసి ఉంచుతున్నారు. కాని వీరిద్దరు మాత్రం బయట పడటం లేదు. తాజాగా వీరిద్దరు కలిసి ఒక వెబ్ మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ సందర్భంగా పలు ఆసక్తికర విషయాలను షేర్ చేసుకున్నారు. మేము ఇద్దరం కూడా ఒకే రకమైన మనస్థత్వంను కలిగి ఉన్నాం. ఆ కారణంగా ఇద్దరం ఎప్పుడు బయటకు తిరుగుతూనే ఉంటాం. ప్రతి రోజు బయటకు వెళ్లి టైమ్ పాస్ చేయాలనుకుంటాం. మా ఇద్దరి మధ్య గొడవలు కూడా జరుగుతూ ఉంటాయి. రెగ్యులర్ గా మా మధ్య గొడవలు అవ్వడం ఆ సమయంలో అషు నా నెంబర్ ను బ్లాక్ చేసి నా ఇన్ స్టా ను అన్ ఫాలో చేయడం చేస్తుంది. తనే మళ్లీ కొన్ని రోజుల తర్వాత కూల్ అయ్యి కాల్ చేసి బయటకు వెళ్దాం అని అడుతుంది. ఇలా మా ఇద్దరి మధ్య స్నేహం కొనసాగుతుందని చెప్పుకొచ్చారు. తనకు అషు గర్ల్ ఫ్రెండ్ అంటూ రాహుల్ అనగా.. రాహుల్ నాకు ఫ్రెండ్ కు మించి అంటూ అషు కామెంట్స్ చేసింది. మొత్తానికి వీరిద్దరి మధ్య వ్యవహారం పూర్తిగా రివీల్ చేయకుండా మెల్ల మెల్లగా క్లారిటీ ఇస్తున్నారా ఏంటీ అనిపిస్తుంది.

# 'ఆదిపురుష్'లో 'లక్ష్మణుడు' అతడేనా..?



యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ లైన్ లో పెట్టిన పాన్ ఇండియా సినిమాలలో 'ఆదిపురుష్' ఒకటి. బాలీవుడ్ దర్శకుడు ఓం రౌత్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు. టీ–సిరీస్ బ్యానర్ పై భూషణ్ కుమార్ – క్రిషన్ కుమార్ – ప్రసాద్ సుతార్ – రాజేష్ నాయర్ – ఓం రౌత్ కలిసి ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. రామాయణ ఇతిహాసం నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ప్రభాస్ 'రాముడి'గా.. బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడు 'లంకేష్' గా కనిపించనున్నారు. ఈ నేపథ్యంలో 'ఆదిపురుష్'లో ఇతర ప్రధాన పాత్రల్లో ఎవరు నటిస్తున్నారనేది ఆసక్తికరంగా మారింది. ఈ క్రమంలో లక్ష్మణుడి పాత్రకు సంబంధించిన ఈ క్రేజీ గాసిప్ సోషల్ మీడియాలో ససర్క్యులేట్ అవుతోంది. 'ఆదిపురుష్' చిత్రంలో రాముడు సోదరుడు లక్ష్మణుడిగా బాలీవుడ్ యాక్షన్ హీరో టైగర్ ష్రాఫ్ నటించనున్నాడట. అలానే సీత పాత్రలో బాలీవుడ్ బ్యూటీ కృతి సనన్ ని ఫైనలైజ్ చేశారని అంటున్నారు. ఈ వార్తల్లో నిజమెంతో తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకు ఆగాల్సిందే. కాగా ఈ చిత్రాన్ని 3డి విజువల్ గ్రాఫిక్స్ తో ఒక వండర్ లా రూపొందించనున్నారు. ఇందుకోసం భారీ బడ్జెట్ కేటాయించినట్లు తెలుస్తోంది. ఈ చిత్రాన్ని తెలుగు హిందీ భాషల్లో ఒకేసారి షూట్ చేసి తమిళ మలయాళ కన్నడ భాషలలో రిలీజ్ చేస్తారని తెలుస్తోంది. అలానే ప్రభాస్ కి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రేజ్ ని దృష్టిలో పెట్టుకొని పలు విదేశీ భాషల్లోకి కూడా అనువాదం చేయనున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ జరుపుకుంటున్న 'ఆదిపురుష్' చిత్రాన్ని 2022 ఆగస్టు 11న (11–08–2022) రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు.

# రకుల్ మార్నింగ్ రాగా.. అందమే యోగానాందం..!



టాలీవుడ్ టాప్ హీరోయిన్ గా కంటిన్యూ అవుతున్న రకుల్ ప్రీత్ సింగ్ ఫిట్ నెస్ గురించి అందరికీ తెలిసిందే. ఎక్కడ ఉన్నా.. ఎలా ఉన్నా.. మార్నింగ్ కసరత్తులు మాత్రం ఆపేది లేదంటుంది. కరోనా బారిన పడిన టైంలోనూ డాక్టర్స్ ప్రిస్క్రిప్షన్స్ యూజ్ చేస్తూనే.. నెగెటివ్ రిపోర్ట్ కొట్టేదాకా నాన్ స్టాప్ గా ఫిట్ నెస్ మంత్రం జపించింది. చివరకు సక్సెస్ సాధించి మళ్లీ సెట్స్ లో అడుగు పెట్టింది రకుల్. అయితే.. సౌత్‌లో సత్తా చాటిన ఈ భామ.. నార్త్ లో పాగావేయాలని తీవ్రంగా ప్రయత్నిస్తూనే ఉంది. గతంలో పలు సినిమాలు కూడా చేసినప్పటికీ.. ఆశించిన గుర్తింపు రాలేదు. దీంతో.. మళ్లీ ప్రయత్నాలు సాగిస్తోంది. ఈ క్రమంలోనే ప్రస్తుతం అజయ్ దేవ్ గన్ సరసన 'మేడే' చిత్రంలో నటిస్తోంది. ఇంద్రకుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న 'థాంక్ గాడ్' మూవీలోనూ నటిస్తోంది ఈ బ్యూటీ. ఇందులో అజయ్ దేవగన్ సిద్దార్థ్ మల్హోత్రా హీరోలుగా నటిస్తున్నారు. కాగా.. ఈ సెండే 'థాంక్ గాడ్' సెట్ లో అడుగుపెట్టిన రకుల్.. తన ఎంట్రీకి సంబంధించిన పలు పిక్స్ సోషల్ మీడియాలో షేర్ చేసింది. తన మొదటి రోజు వర్క్ ఎలా ఉందో ఫ్యాన్స్ తో పంచుకుందీ బ్యూటీ. 'కొత్త చిత్రానికి ముందు హ్యాపీ ఫేస్' అంటూ ఓ చిత్రాన్ని మేకప్ వేసుకుంటున్న మరో ఫొటోను షేర్ చేసింది. ఆ తర్వాత ఒక వీడియోను కూడా షేర్ చేసింది. Morning madness అనే హ్యాష్ట్యాగ్తో పోస్ట్ చేసిన ఈ క్లిప్.. ఫ్యాన్స్ ను ఆకట్టుకుంది. అయితే.. లేటెస్ట్ గా 'పింక్ విల్లా సౌత్' నుంచి మరో ఫొటోను షేర్ అయ్యింది. మండే మార్నింగ్ ఫిట్ నెస్ సెషన్ కు వెళ్తున్న రకుల్ కేక పెట్టిస్తోంది. ఎన్–90 మాస్క్ ధరించిన బ్యూటీ.. యాష్ కలర్ ఫిట్ నెస్ డ్రెస్ లో మార్నింగ్ యోగాకు సిద్ధమైంది. ఈ ఫొటో అభిమానులను అలరిస్తోంది.

# మెగా మల్టీస్టారర్‌లో బుట్టబొమ్మ..?



మెగాస్టార్ చిరంజీవి – మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కలిసి స్క్రీన్ షేర్ చేసుకుంటున్న లేటెస్ట్ మూవీ 'ఆచార్య'. కొరటాల శివ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. కొణిదెల ప్రొడక్షన్స్ మరియు మ్యాట్నీ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్లపై రామ్ చరణ్ – నిరంజన్ రెడ్డి సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తు న్నారు. ఇందులో చిరంజీవికి జోడీ గా కాజల్ కిచ్లు నటిస్తుండగా.. చరణ్ కి జంటగా ఎవరు నటిస్తారనే దానిపై ఇంకా క్లారిటీ రాలేదు. అయితే ప్రస్తుతం ఫిలిం సర్కిల్స్ లో వినిపిస్తున్న టాక్ ప్రకారం స్టార్ హీరోయిన్ పూజా హెగ్డే ఈ చిత్రంలో చరణ్ సరసన నటించ నుందట. చరణ్ – పూజా కలిసి ఇంతకముందు 'రంగస్థలం' సినిమాలో జిగేల్ రాణి సింగ్ లో స్టెప్పులేసిన సంగతి తెలిసిందే. కొరటాల శివ తనదైన శైలిలో సామాజిక అంశాలకు కమర్షియల్ హంగులు జోడించి రూపొందిస్తున్న ఈ చిత్రంలో బుట్టబొమ్మ పూజా హెగ్డే కోసం మంచి రోల్ క్రియేట్ చేసాడట. పూజా ఇంతకముందు చేయని పాత్ర అని.. అది కూడా ఓ విలేజ్ గర్ల్ క్యారక్టర్ అని అంటున్నారు. ఇందులో నిజమెంతో తెలియదు కానీ పూజా ఫిబ్రవరిలో 'ఆచార్య' సెట్స్ లో అడుగుపెడుతుందట. ఇకపోతే చరణ్ ఇందులో 'సిద్ధ' అనే పవర్ ఫుల్ రోల్ లో కనిపించనున్నాడు. కాగా దేవాదయ భూములు మరియు నక్సలిజం నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. దీని కోసం ఇండియాలోనే అతి పెద్ద టెంపుల్ టౌన్ సెట్ నిర్మాణం చేపట్టారు. ఈ చిత్రానికి మణిశర్మ సంగీతం అందిస్తుండగా.. తిరు సినిమాటోగ్రాఫర్ గా వ్యవహరిస్తున్నారు.

# ఇండోనేషియా దీవుల్లో.. తెలుగు సోయగం!



'శోభిత ధూళిపాల..' ఈ అచ్చ తెలుగు అందం ఈ మధ్యనే తెలుగు ప్రేక్షకులకు దగ్గరైంది. మొదట్లో బాలీవుడ్‌లో తన లక్ ను టెస్ట్ చేసుకున్న ఈ భామ.. పలు సినిమాల్లో నటించంది. అనురాగ్ కశ్యప్ దర్శకత్వంలో వచ్చిన 'రామన్ రాఘవ్ 2.0'లో నటించింది శోభిత. ఆ తర్వాత 'చెఫ్ప అనంతరం 'కాలా కాండిస వంటి హిందీ సినిమాల్లో యాక్ట్ చేసింది. ఆ తర్వాత టాలీవుడ్ కు వచ్చింది. తెలుగులో అడవి శేష్ హీరోగా వచ్చిన సస్పెన్స్ థ్రిల్లర్ 'గూఢచారి' లో నటించింది. ఆ సినిమాతో ఇక్కడి వారికి పరిచయమైంది. అయితే.. ఈ సినిమా సూపర్ హిట్ అయినప్పటికీ.. ఆ తర్వాత పెద్దగా అవకాశాలు రాలేదు శోభితకు. కరోనా లాక్ డౌన్ కూడా ఈ అమ్మడి ఆశలకు అడ్డంకిగా నిలిచింది. అయినప్పటికీ తన జర్నీ కి బ్రేక్ ఇవ్వకుండా.. పలు వెబ్ సిరీస్లు చేస్తూ బిజీగా ఉంది శోభిత. సినిమాల్లో పెద్దగా ఛాన్సులు రానప్పటికీ.. ఇన్స్టాగ్రామ్లో ఈ అమ్మడి క్రేజ్ మామూలుగా లేదు. దాదాపు 525కే ఫాలోవర్స్ను సొంతం చేసుకుందీ బ్యూటీ. అందాల ప్రదర్శనకు ఏ మాత్రం మొహమాట పడకుండా.. టాప్ టూ బాటమ్ స్కిన్ షో చేస్తుంటుందీ అమ్మడు. బోల్డ్ పిక్స్ తో బోలెడు అందాలు ఆరబోస్తున్న ఈ తెలుగు శోభితాన్ని కళ్లప్పగించి చూస్తుంటారు ఫ్యాన్స్. అయితే.. తాజాగా 'మేడ్ ఇన్ తెనాలి' బ్యూటీ ఇండోనేషియాలో సేద తీరుతోంది. రియావు దీవుల ప్రావిన్స్లో అతిపెద్ద నగరమైన బాటంలో సందడి చేస్తోంది. ఆ ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది శోభిత. బేర్ ఫూట్ తో చేతిలో హ్యాట్ తో ఈ అమ్మడు ఇచ్చిన ఫోజ్ వైరల్ అవుతోంది.

# ఆచితూచి అడుగులు వేస్తున్న సూపర్ స్టార్ అల్లుడు..!



నటశేఖర కృష్ణ అల్లుడిగా.. సూపర్ స్టార్ మహేష్ బాబు బావగా సినీ ఇండస్ట్రీలో అడుగుపెట్టిన సుధీర్ బాబు.. తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకుంటున్నాడు. మంచి కంటెంట్ ఉన్న సినిమాలను ఎంచుకుంటూ హిట్స్ అందుకుంటున్నాడు. గతేడాది ఓటీటీలో రిలీజైన 'వి' సినిమా రిజల్ట్ ఎలా ఉన్నా సుధీర్ బాబుకు మాత్రం మంచి పేరే తెచ్చిపెట్టింది. అందుకే ఇంద్రగంటి మోహనకృష్ణ కాంబినేషన్ లో మరో సినిమా చేస్తున్నాడు. సుధీర్ బాబు సమర్పణలో బెంచ్ మార్క్ స్టూడియోస్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెం.1 గా రానున్న ఈ చిత్రాన్ని బి.మహేంద్రబాబు – కిరణ్ బాలపల్లి నిర్మించనున్నారు. అయితే దీని కంటే ముందే 'శ్రీదేవి సోడా సెంటర్' సినిమాతో తనకంటూ మాస్ ఇమేజ్ తెచ్చుకోవాలన్నది సుధీర్ ప్లాన్ అని తెలుస్తోంది. 'పలాస 1978' ఫేమ్ కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంపై పాజిటివ్ బజ్ ఉంది. 70ఎమ్.ఎమ్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై విజయ్ చిల్లా – శశి దేవిరెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తన ఫ్రెండ్ నిర్మిస్తున్న 'శ్రీదేవి సోడా సెంటర్' విషయంలో సుధీర్ అన్నీ తానై జాగ్రత్తగా చూసుకుంటున్నాడని తెలుస్తోంది. అలానే బడ్జెట్ ఓవర్ కాకుండా ఈ సినిమాకు సంబంధించిన ఫైనాన్స్ కంట్రోల్ విషయంలో కూడా సుధీర్ బాబు హ్యాండ్ ఉందని టాక్. ఇలా తాను నటించే రెండు సినిమాల్లో ఒక దానికి ప్రొడ్యూసర్ గా మరో దానికి ప్రొడక్షన్ కంట్రోలర్ గా సుధీర్ బాబు వ్యవహరిస్తున్నాడని అంటున్నారు. ఏదేమైనా ఈ రెండు సినిమాలతో సుధీర్ బాబు నెక్ట్స్ లెవల్ హీరోల సరసన చేరుతాడని ఫ్యాన్స్ నమ్మకంగా ఉన్నారు.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed at Unyted Publications from H.no.# 5+-61-3,Rajendra Nagar,Seethampeta,Visakhapatnam-16,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16, Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com